cP03H 271
C

శ్రీనాథుని పంచపాత్రిణములు

(పరిశోధనావ్యాసములు)

రచన:
పెదపాటి నాగేశ్వరరావు

894.8271
NC14

సారస్వత గురుకులము
చిలకలూరిపేట, గుంటూరు (జిల్లా)

Blank Page

CP03 H2[illegible]1
I
25-12-05

శ్రీనాథుని
పంచప్రాణములు

(పరిశోధనావ్యాసములు)

రచన :
పెదపాటి నాగేశ్వరరావు

సారస్వత గురుకులము
చిలకలూరిపేట, గుంటూరు (జిల్లా)

ప్రథమావృత్తి

ప్రతులకు:

పెదపాటి నాగేశ్వరరావు, ఎం. ఏ.

4-1-11, తిలక్ రోడ్,

హైదరాబాద్-1. (ఆం. ప్ర.)

ముద్రణ:

శ్రీవాణీ ప్రింటింగ్ వర్క్స్,

కోఠి, హైదరాబాద్-1.



మాతృశ్రీ

పవిత్ర

స్మృతికి

మున్నుడి

శ్రీనాథ మహాకవిని గూర్చి ఎందరో మహానీయులు వ్రాసి యున్నారు. చర్విత చర్వణములు గాక నాకు తోచినవి నూత నములనిపించిన విషయములతో నీ గ్రంథము కూర్చితిని. దీనిని సహృదయులు సమాదరింప గలరని ఆశింతును.

దీనిని ఈ రూపమునకు తెచ్చుటకు తోడ్పడిన వారందరికిని శ్రీ రామకృష్ణ రావు శ్రీ భరద్వాజ, శ్రీ సత్యప్రసాదు, శ్రీమతి బృందవతీదేవి శ్రీ పాపయ్యశాస్త్రి గారలకు కృతజ్ఞతలు.

విట్లు.
గ్రంథకర్త

విషయసూచిక

౧. శ్రీనాథుని సరస్వతి
౨. శ్రీనాథుని శృంగారము
౩ శ్రీనాథుని నాయక
ప్రతినాయకులు : వ్యాసుడు
౪. శ్రీనాథుడు : స్వర్ణహంస
౫. శ్రీనాథుని బ్రహ్మోపాసన

1

వాఙ్మయ జీవులకు
వాణియే ప్రాణము

వారు వాణీస్తోత్రము
చేయకుందురా ?

ఐన

వీరశైవ వాణీపాణిఁడైన
శ్రీనాథుఁ డెట్లొనర్చెను ?

శ్రీహర్షునిపై శ్రీనాథుని
పై చేయి ఎట్లు ?

" పలుకుతోడై తాంధ్రభాషా
మహాకావ్యా నైషధగ్రంథ సందర్భమునను "

అని ఆమె సహాయమును
శ్రీనాథుడు నైషధవిషయమున నెల్ల
ప్పుడు స్మరించుచునే యుండెను.

కాని శ్రీనాథుని వ్యాఖ్యాతలు
విమర్శకులు నిర్ఝరముగ ఈవిషయము
మఱచిపోయిరి ? ఎందుకు ?

ఎట్లు ?

శ్రీనాథ మహాకవి వ్రాసిన శృంగార నైషధమును గూర్చి సాహిత్యవిమర్శలను పేరిట పొత్తములపై పొత్తములు సాహిత్య చరిత్రలలో చణకులు వ్యాఖ్యానములు ప్రకటించిరి. ఇంకను ప్రకటితములగునని భావించుటలో విశేషమేమియు నుండబోదు. ఇంతవరకు వెలువడినవి శైవధర్మముపై శ్రద్ధలేని వారి వ్రాతలగుట వలన ఆవ్రాత ఎంతదయినను శ్రీ నాథుని భావసౌందర్యము నందజాలక నీరసము లై పోయినవి. శృంగార నైషధ వ్యాఖ్య వీరశైవ-ఉగ్రశైవ సమయముల వాసనలు లేనిదగుట వలన అది కేవలము ప్రతిపదార్థముల పుట్టయై మిగిలినది. శ్రీ నాథుని పాండిత్యమునకది తీరని కళంకము కర్తలు పూజ్యులయిన పండితులయినను శ్రీనాథ మహాకవి వంటి యుగకర్త యాశయములకే దెబ్బతీసిరి గావున, వారి లౌకిక సాహిత్య పాండిత్యమును శ్రీనాథుని విషయమున మాత్రము దూరముగ నుంచవలసినదే! చిత్తగింపుడు :

జగమునుతింపగ జెప్పితి
వెగ్గడయ్యకు నాయనుంగు బెద్దనకు గృతుల్
నిగమార్థ సారసంగ్రహ
మగు నాయారాధ్య చరిత మాదిగ బెక్కుల్

అని శృంగార నైషధమున కృత్యాదిని 14 వ పద్యము. దినిలో పండితారాధ్య చరిత్ర రచన విషయము స్పష్టముగ నున్నది. కాని సర్వంకషా వ్యాఖ్యాకారుడు శైవ వాఙ్మయ విముఖుడగుట వలన వ్యాఖ్య దారిదప్పి పరిణామమైనది.

ఇట్టి స్పష్టములయిన చోటులలోనె వ్యాఖ్యాకారులు సమయ దూరగులయినచో గ్రింథ గ్రింథుల విషయమై చెప్పవలెనా! తెలుఁగు దేశములో పుట్టి తెలుఁగు సాహిత్యమున యుగక ర్తయైన శ్రీ నాథుని భావములు తెలియని పెద్దలు కొందరు శ్రీ హర్షుని గ్రింథ గ్రింథుల పేరిట వెతుకుట నారంభించి శ్రీనాథునిపై తమ యక్కసు తీర్చికొనిరి. కాని సాహిత్య విజ్ఞానముల సర్వస్వానుగు శ్రీనాథ సరస్వతి అంత తేలికగ సంస్కృత పండితుల మనుకొను వారికి చిక్కునది గాదు.

శ్రీనాథుని వంశము శాఖ-కాలము లేవైనను వ్రాసిన ప్రతి పదమునందును వీరశైవ సమయము హృదయ దఘ్నముగ ననుభవించి నిబంధించెను. వీరశైవ కథలను మాతృమై తీసికొని వీరశైవ ధర్మ ప్రేమికులను మాత్రమె కావ్యపతులను గాజేసి విన్నవించు కొన్నాడు. అట్టి వీరశైవ కథలలో నైషధమొకటి. సంస్కృతమున శ్రీ హర్షుడను కవి నైషధీయ చరితమను పేరిట ప్రౌఢ ప్రబంధము నొకదానిని సంతరించెనని సాహిత్య చరిత్ర చదివినవారికి తెలియును. సంస్కృతమున నైషధీయ చరిత్ర వ్రాసిన శ్రీ హర్షుడ ద్వైతి యని పలువురి అభిప్రాయము. కాని అది అతని నైషధీయ చరితను బట్టిగాక, ఇతరములయిన ఖండన ఖండఖాద్యము వంటి గ్రంథములను బట్టి యేర్పడినది. ఆయాపొత్తములలో శ్రీహర్షుడు సంపూర్ణముగ శాంకరాద్వైతి యైనను నైషధీయ చరిత్రమున నట్టి ఛాయలు లేవని మాయభిప్రాయము. ఈ విషయము సరస్వతీ దండకము వ్యాఖ్యలో వివరించుచున్నాను. ఇట్టి గ్రింథగ్రంథులను బట్టి శ్రీనాథుడు శ్రీహర్షునికి మెరుగులు దిద్దెనని చదువరులు ముందు గ్రహింపగలరు.

నలుడు మహావీరుడు షట్ చక్రవర్తులలో నుత్తముఁడు శైవుఁడు అట్టి వీరుడు శైవుడు నగువానికి శృంగార పరిమళము తక్కువా? కాని అది ధర్మశృంగారము. దాని రహస్యము శ్రీనాథుని వంటి రసిక సార్వభౌమునికే యెఱుక!

కర్కోటకస్య నాగస్య దమయన్త్యానలస్యచ
ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్ (భారతము)

మరియు నతఁడు రాజర్షి. అందులకే అతని శృంగారము పవిత్ర దాంపత్య బద్ధము. ఎట్టిదా దాంపత్యము?

వాగర్థా వివసంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే
జగతఃపితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ ॥

అను శైవైక వేద్యమయినది. సతీత్వము పార్వతీదేవికి చెల్లినట్లు వేరు దేవతలకు చెల్లునా? ఇది శ్రీహర్షుడు-శ్రీనాథుడు చాల జాగ్రత్తగ నలకథ యందంతర్హితముగ దాచినగ్రంథి. చిత్తగింపుడు—

శ్రీహర్షుడు :-

దిగీశబృందాంశ విభూతిరిక్తాం
దిశాం సకామప్రస రావరోధినీం
బభారశాస్త్రాణి దృశం ద్వయాధికాం
నిజత్రినే త్రావతరత్వ బోధికాం

శ్రీ నాథుడు :

తా దృగ్నేత్రుని యపరావతార మగుట
దెలుపు దిక్పాల కాంశావతీర్ణుడతడు
కామసంచార వారణపర్గళమైన
శాస్త్రమనుపేరి యధికలోచనము కలిమి.

అని నలుని శివునియొక్క అవతారమన్న విషయమును ఆధార ముగ నిద్దరు కవులు నిఱూపించి-తక్కిన కథలో తమతమ మతి ననుస రించి వర్ణనావైశద్యము వెలయించిరి.

కాని నైషధ పాఠకులకు వ్యాఖ్యాకారుల దోషమువలన శైవావతారముగ గాక నలుడు భారత నలుడుగ మాత్రమే దర్శన మిచ్చును. చివరికి విమర్శకులు భారత విమర్శన దృష్టితో శ్రీహర్ష శ్రీనాథుల జూచి చూపి నిర్వేదము సృష్టించుచున్నారు. శ్రీనాథుని నలుడు వీరశైవుడు. స్మార్తశైవుడే మాత్రమును కాదు. శ్రీనాథుడే ఎలుగెత్తి "వీరశైవాచారపారగునకు నైషధ స్మార్తవునకు" అని సంబోధించెను (6-95) శ్రీనాథుని శైవ సమయ సంకేతము చాల ఉత్తమమయినది. శ్రీనాథుని భారతీస్తుతిలో నిది స్పష్టము. అట్లే శ్రీహర్షుని కృతియు చూడదగినది. ఈ గ్రంథిలో ఎవరెట్లు పోటీపడిరో తేటతెల్లముగ నున్నది.

మధ్యేసభాంసావతకార ఖాలా
గంధర్వ విద్యాధర కంఠ నాలా
త్రియామయీభూత వలీవిభంగా
సాహిత్య నిర్వర్తిత దృక్తరంగా

ఆసీదధర్వా త్రివలి త్రివేదీ
మూలాద్వినిర్గత్యవి తాయమానా
నానాభిచారోచిత మేచకశ్రీ:
కృతిర్యదీయోదర రోమరేఖా

శైవ సాఙ్ఛరితం యదీయం
కల్పశ్రియా కల్పవిధిర్యదీయః
యస్యాః సమస్తార్థ నిరుక్తిరూపై
ర్నిరుక్త విద్యాఖలు పర్యణంసీత్

జాత్యాచ వృత్తేన చ భిద్యమానం
ఛందో భుజద్వంద్వమభూద్య దీయం
శ్లోకార్ధ విశ్రాంతి మయీభవిష్ణు
పర్వద్వయీసంధి సుచిహ్నమధ్యమ్ ॥

అసంశయంసా గుణదీర్ఘ భావకృతాం
దధాన వితతిం యదీయా
విధాయికా శబ్ద పరంపరాణాం
కిం చారచి వ్యాకరణేన కాంచి

స్థితైవ కంఠేపరిణమ్య హారలతా
బభూవోదిత తారవృత్తా
జ్యోతిర్మయీ యదృజనాయ విద్యా
మధ్యేజ్ఞ మజ్ఞేన భృతావిశంకే

అవైమి వాది ప్రతివాదిగాఢ
స్వపక్ష రాగేణ విరాజమానే
తే పూర్వపశ్చోత్తర పక్షశాస్త్రే
రదచ్ఛదౌ భూతవతీ యదీయా

బ్రహ్మార్ధ కర్మార్థక వేదభేదాద్
ద్విధావిధా యస్థితయాత్మ దేహమ్

చకోరిపరాచ్ఛాదన చారు యస్యా
మిమాంసయా మాంసలమూరు యుగ్మమ్

ఉద్దేశ పర్వణ్యపి లక్షణేపి
ద్విధోదితై: షోడశభి: పదార్థై:
ఆన్వీక్షకీం యద్ధననద్యిమాలీం
తామముక్తి కామాకలితాం పరీతిమ:

సపల్లవం వ్యాసపరాశరాభ్యాం
పరిణీత భావాదుభయీ భవిష్ణు
తన్మాస్య పద్మాద్య పలక్ష్యమాణం
యత్పాణియుగ్మం వివృతేపురాణం

ఆకల్ప విచ్ఛేద వివర్జితోయ:
సధర్మచారస్త్రివర్గి ఏవ యస్యా:
పశ్యామి మూర్ధాకృతి మూలశాలీ
కంఠస్థిత: కస్యముదేన వృత్త:

యాసోమసిద్ధాంత మయాననేవ
శూన్యాత్మతావాద మయోదరేవ
విజ్ఞాన సామస్త్యమయాం తరేవ
సాకారతాసిద్ధి మయాఖి లేవ ॥ 10-74 నుండి 80

ఇందులో శ్రీహర్షుని అగాధ పాండిత్య పరిచయమున్నది. ఇది కేవలము కథలోని సన్నివేశమునకు తగిన సరస్వతి మాత్రమే గాక శ్రీహర్షు డుపాసించు సరస్వతి యొక్కరూపము. పరీతి కవి-

వాఙ్మయారాధకుడు తన ఇష్టదైవమగు వాగ్దేవిని తప్పక ప్రార్థించును లేదా కథలో అవకాశము గలచోట వర్ణించును. కేవలము వర్ణించుట యా-శ్రీహర్షుడు మైమరచి పాండిత్యమును ధారపోసెను. ఇందులో ఒక గ్రంథిని బొడిగెను. అది ఏమి? దీని తాత్పర్యము చూడుడు. వ్యాఖ్యాకారుల భావములను పరిశీలింపుడు. అపుడు శ్రీహర్షుని భావమెంత యుత్కృష్టమో తెలియగలదు. కాలాంతరమున శ్రీహర్షుని కృతిపై వెలసిన వ్యాఖ్యాకారులు ఎట్లు నైజభావ దూరగులో సామాన్య పాఠకుని భ్రమ-ప్రమాదములలో పడవేయుట కెట్లుపయో గింతురో చూడవచ్చును.

భారతీదేవియొక్క :-

కంఠము	—	గాంధర్వవిద్య
త్రివళి	—	త్రయీవిద్య
కటాక్ష విక్షేపము	—	సాహిత్య శాస్త్రము
నాభి ఉదరము	}	అభిచారక్రియలుగల అథర్వవేదము
చరిత్ర	—	శిక్షా శాస్త్రము
భావువులు	—	జాతి వృత్త భేదముగలచందః శాస్త్రము
భావుబంధ రేఖలు	—	శ్లోకములందలి పూర్వాపర పాదములు
గుణములు	—	వ్యాకరణ శాస్త్రములో గుణములు
మొలనూలు	—	దీర్ఘభావములు
కంఠభూషణము	—	జ్యోతిషము
క్రిందపై పెదవులు	—	వాద-ప్రతివాదములుగల శాస్త్రము
ఊరువులు	—	బ్రహ్మార్థ కర్మార్థక శాస్త్ర చర్చలుగల మీమాంసా శాస్త్రము

దంతములు — షోడశపదార్థ వివక్షగల అన్వీక్షకి
ఊరుపల్లవములు — వ్యాస - పరాశరములు
చేతులు — మత్స్య - పద్మాది లక్షితము లయిన పురాణవిద్య
కంఠమాల — శ్రుతిమూర్ధములయిన ధర్మశాస్త్రములు
ముఖము — సోమ సిద్ధాంతము
ఉదరము — శూన్యవాదము
సాకారము — సర్వశాస్త్ర విజ్ఞానము

ఇది సామాన్యముగ శ్రీహర్షుడిమిడ్చిన భావసౌందర్యము ఇది తరచి చూచినచో శ్రీహర్షుని సామయిక సంకేతము తెలియును,

ఇది భారతీదేవి నఖశిఖవర్ణనము వంటిది. మొదటి పద్యములో కంఠమును పర్ణించినాడు. చివరి పద్యములో ముఖమును వర్ణించినాడు ఈ ముఖవర్ణన చాల ముఖ్యమయినది. ఆమె ముఖము సోమసిద్ధాంత మనినాడు. సోమ సిద్ధాంతమనగా సోమునిగూర్చి చెప్పు సిద్ధాంతము. స + ఉమ = సోమ-శివుడు. పాశుపతము-లాకులము-సోమము-రస వాదమునని శైవసిద్ధాంతము ఉగ్రరూపములో నాసేతుహిమాచలము ప్రాకినది. స్మార్తశైవము-ఆరాధ్య శైవములనువాటికి చరిత్రలేదు. ఐసవేశ్వరుని వీరశైవము చాల అధునాతనమైనది. దీనికి ముందే ప్రచలితమయిన ఉగ్రశైవ సమయములలో సోమ మొకటి. సోముడు - సోమలత - సోమము - సోమ సిద్ధాంతము కాలాంతరమున బ్రాహ్మణ మతములాచి కొన్నవి. ఈనాడు సోమ సిద్ధాంతము బ్రాహ్మణ ధర్మాం తర్గతమను వాదముగూడ నున్నది. దానినంగీకరించు పండితులెవరు? ప్రస్తుతమునకు వత్తము. హర్షుడు

వర్ణించిన భారతీదేవియొక్క ముఖము సోమసిద్ధా తము, ఆమె కంఠ నాళము షడ్వ్యాఖ్యంగములు సవైదిక అష్టావశవిద్యలు, ఆమె నడుము శూన్య సిద్ధాంతము. అనగా ఉగ్రశైవుల వాదన యందున్న రహస్యములలో శూన్య సిద్ధాంత మొకటి. కనుక ఆ శూన్య సిద్ధాంతము ఆ వీరశైవ భారతికి నడుము. ఈ శూన్య సిద్ధాంతము నఅయుటకు కర్ణాటక వీరశైవము తిలకింపుడు. పర్శుదేవుని శూన్య సంపాదన ఉత్తమ మయిన యుదాహరణము. ఆ శూన్యమె బయలు. "బయలు నిర్భయలు" నని గొంతెత్తి పాడని వీరశైవ సిద్ధుడున్నాడా? కర్ణాటక భక్తి సాహిత్యమును బహుధా పరిమళింపజేసిన బయలు భక్తుల భజనలు - పాటలు - కీర్తనలు - యోగపర్శనలు ఆధునికీకరణము పొందిన వీరశైవమునకు దర్పణము పట్టును.

ఈ విషయమై వ్యాఖ్యాకారులందరు తప్పు తోర్చి బట్టినవారె నైషధమునకు దాదాపు ముప్పది యిద్దరు పండితులు వ్యాఖ్యానము వార్శిరని తెలియుచున్నది. వారందరు శూన్యసిద్ధాంత మనగానే బౌద్ధ మనియు, సోమసిద్ధాంత మనగానే పంచాంగ జ్యోతిషమనియు అన్వయములేని వ్యాఖ్యలు చెప్పినవారె. శ్రీహర్షుడు భారతీదేవిని వర్ణించినపుడు సేశ్వరదర్శనములు - సవైదికములునయిన విద్యలను మాత్రమే తీసికొని అంగాంగవర్ణనలలో నిమిడ్చెను. నిరీశ్వర వాదనలు చార్వాక దర్శనములు స్పర్శింపలేదు. అపుడే ఆమె సంపూర్ణవైదిక దర్శనము. మల్లినాధసూరి కూడ దీనివిషయ మాలోచించలేదు. ఎక్కడ భారతీదేవి? ఎక్కడ శూన్యవాదము? శూన్యవాదులు భారతీ దేవి నంగీకరింతురా? అంగీకరింపనివారిని భారతీభక్తులు జతగూర్చు గొనగలరా? వ్యాఖ్యాకారులు బహుకాలము శైవవాసనాదూరగులు

కనుక ఈ శూన్యమున కర్థము వారికి తెలియదు. ఇప్పట్టున శ్రీహర్షుడును ఉగ్రశైవమగు సోమ సిద్ధాంతము నభిమానించువాడని తెలిసెడిని. అద్వైతి మాత్రముకాదు. అయినచో ఆ వాదమునకు సంబంధించిన విషయమును చెప్పియుండెడివాడె. వ్యాస పరాశరుల పేరుతోపాటు శంకరాది అద్వైతవాదుల పేర్లుగూడ ఇమిడ్చియుండెడి వాడు. అది జరుగలేదు. అద్వైతవాదులకు బద్ధవ్యతిరేకములయిన సోమసిద్ధాంతము శూన్యవాదములను పరమ ప్రామాణములుగ ఇమడ్చి నాడు. అద్వైతి అయినచో భారతీస్తుతిలో అద్వైత విషయములు విడుచుటకు కారణము ?

ఇక శ్రీనాథుని భావమారయుదము. శ్రీనాథుడో పరమ మాహేశ్వరుడు. శ్రీహర్షుని భావముతో నేకీభవించుచు భారతీదేవి యొక్క సోమసిద్ధాంతానన్యత్వము నంగీకరించెను. నిజమునకు శ్రీనా థుడెన్నిసారులు పాశుపతవ్రత మగ్గింపలేదు ?

భీమఖండమున :

ఎప్పుడు కలియుగంబేతెంచు క్రమవృత్తి
పాపంబులన్నియు ప్రబలుచుండు
పాపంబు లొకథంగి ప్రతియం బొందిన
వానిద తృణభక్తి నాటుకొనును
వానిద దృఢభక్తి నాటుకొన్నప్పుడు
ధర్మంబు వర్తించు తరతరంబు
ధర్మంబు వృద్ధిపొందగ జిత్తమున బట్టు
లింగార్చనావిధి మంగళంబు

అంతట విభూతి యలదంగ నాసవుట్టు
అంతమీదట గల్గు రుద్రాక్షు కలన
పాశుపత మటమీదను పదిల పడును
ముక్తిలతికకు నదిగదా మూలదుంప [5-157]

వివిధ ఉగ్రశైవ సమయములను సానుకూలముగ నగ్గించినకవి శ్రీనాథుడొక్కడేనేమో! అందును కాశీఖండాద్యనువాద గ్రంథములలో కూడ పొల్లుపోలేదు. స్వతంత్ర వృత్తితో నారంభించిన నైషధమున భారతీస్తుతి యందుకూడ సామయిక జాగ్రత కాపాడినాడు. శ్రీహర్షునికంటె మరియొక మెట్టెక్కి భారతీదేవి అంగాంగ వర్ణనలలో వీరశైవమునకు వ్యతిరేకములయిన పదములను తొలగించినాడు. శ్రీహర్షుడు భక్తితో జాగ్రత్తగ యిమిడ్చిన - వ్యాసపరాశరా భ్యాం - అనువిశేషణము నుత్తరించివైచెను. ఇది వీరశైవము పై అభిమానములేని వాడెవడు చేయలేడు. చేసినందు వల్ల శ్రీనాథుడు వీరశైవేతరుడు కాజాలడు.

వ్యాసపరాశరాభ్యాం—అనువిశేషణము తీసివేసినందువల్ల కలిగిన విశేషమేమి? అన్నచో వివరణమరయుదము. వ్యాసపరాశరులు భారతీయ సాహిత్యమున సూర్య చంద్రులవంటి వారు. బ్రాహ్మణేతరులుగ జన్మించినను బ్రాహ్మణత్వము తపస్య ప్రధానముగ సంపాదించి బ్రాహ్మణ ధర్మమును వృద్ధిపరచిరి.

సానగాది మహర్షులకు ప్రసాదితమైన బ్రహ్మవిద్య తపఃప్రధానముగ అథర్వణాది ఋషులు పలు మహాత్ములకు పంచి యిచ్చిరి. మధువిద్యా తృప్తులయిన మహాత్ములు పెంపొందించిన బ్రాహ్మణ ధర్మము దినదిన ప్రవర్ధమానమై భారతదేశమును భారతీదేశమొనర్చినది.

అందు వ్యాసపరాశరుల స్థానము సుస్థిరము. వ్యాసుడు మొదట అష్టా దశపురాణ కర్తగ శైవభావమునందలేక పాపియై చివరికి నందికేశుని చే పరివర్తనపొంది శైవుడై తరించెనట.

దీనిని శ్రీనాథుడు పలురీతులలో హృదయంగమముగ కావ్య మయ మొనర్చెను. కాశీఖండము - భీమఖండము రెంటను వ్యాసుని పతనమును వర్ణించుపట్టులు మిల్టను మహాకవి సాటను పతనమునకు బలె భావగంభీర గర్భితములయిన శబ్దములతో వర్ణించెను. దానిని ముందు వ్యాసుడను శీర్షికలో చూతము. ఇక్కడ శ్రీనాథుడు వర్ణించిన భారతీదేవి వీరశైవ భావకలిత గావున వ్యాసపరాశర శబ్దము తొలిగింపబడినది. సోమ సిద్ధాంతము - శూన్యవాదముల సంగతి తెలిసి నందువనలనే శ్రీనాథుడు ఆ శబ్దములనుంచినాడు. నిరీశ్వరవాదము లనుజెప్పు మాటలను చేరనియలేదు. కనుక శ్రీహర్షుని గ్రంథ గ్రంథి యగు భారతీదేవి స్తుతిలో శ్రీనాథుడు మార్చిన మాటలు సంపూర్ణ ముగ సమయోచితరీతిలోనున్నవి. సందర్భమునకు వన్నె చెట్టుచున్నవి. ఈ విషయమై వ్యాఖ్యాకారులు పట్టించుకోలేదు. చిత్తగింపుడు.

శ్రీనాథుని దండకము.

జయ జయ జనయిత్రి కళ్యాణ సంధాత్రి! గాంధర్వ విద్యా కళాకంఠనాళాం త్రివేదీవళీం సార సాహిత్య సౌహిత్య నిర్వర్తత పోర్ణిల్ల సద్భక్తరంగా మనేకాభిచార క్రియాహోమ ధూమావళీ మేచ కాభర్వణామ్నాయ రోమావళీం కల్పశాఖాతురాకల్ప సాఖాచ్ఛరిత్రాం నిరుక్తప్రియోక్తిం భుజద్వంద్వతా మళ్నువానేన సంశోభితాం ఛన్ద సా జాతి వృత్తప్రభేద ప్రభిన్నేన విద్యామయీం త్వాం భజే.

భగవతి గుణదీక్ష భావోద్భవాం సంతతిం సందధానం మహా
శబ్దనిష్పాదకం వ్యాకృియాశాస్త్ర కాంచీకలాపం కటీమండలే బిభ్రతీం
జ్యోతీషాహారదండేన తారోదయ స్ఫూర్తి విద్యోతమానేన నిభాృజితా
మాత్మ పఙానురాగాస్వితాభ్య ముభాభ్యాంచ పూర్వోత్తరాభ్యాం
మహోదర్శనాభ్యాం పృతిష్ఠా పితోష్ఠ పృవాళాం.

పరబృహ్మార్థకర్మార్ద భేదాద్విధాయ స్వంశరీరం పృతిష్ఠాంపరాం
పృాప్తయా చారు మీమాంసయా మాంసలే నోరుయుగ్మేన సమ్యక్ప
రాచ్ఛాదనం లాలయన్తీం ముహుఃపత్రిదానే గుణాన్వీతపూగా
సకృత్ఖండన పౌర్ణిమాఢౌక మానేన దన్తాత్మనా తర్కతన్త్రేణ కామ
వ్యభిఖ్యాం ముఖేఖ్యాపయన్తీం ధ్రువం దేవి వన్దే తమాంత్వానహామ్.

దృహిణి గృహిణి మత్స్యపద్మాది సంలక్షితం, పాణిపద్మం
త్వదీయం పురాణమ్ శిరస్తావకమ్ నిగ్మలం ధర్మశాస్త్రమ్ దలాభ్యాం
ధ్రువా వోంకియా మన్త్రిరాజస్య తద్బిందునా చిత్రికం ఫాలభాగే
తదర్ధేన్దునా తేవిరించి ర్వీపంచి కలక్వాణనా కోణచాపం పరిణిన్యే
స్వయమ్ భవతు మమసదా శుభం భారతి త్వత్పృసాదా దసాధారణ
త్వతత్కృపాధార భూతం పృభూతమ్.

నమస్సోమ సిద్ధాన్త కాన్తాననాయై
నమశ్శూన్య వాదాత్మ మధ్యాన్వితాయై
సువిజ్ఞాన సామస్త్య హృత్పంకజాయై
నమస్తేస్తు సాకారతాసిద్ధి భూమ్నే

నమస్తేస్తు కైవల్య కల్యాణసీమ్నే, నమస్సర్వగీర్వాణ చూడా
మణి శ్రేణి కోణపృభాజాల లాలితపస్మేర పాదంబుజాయై నమస్తే

శరణ్యే! దమస్తే వరేణ్యే! నమశ్నర్మదాయై నమో నర్మదాయై!
నమశ్శాశ్వతాయై! నమో విశ్వితాయై!

నమశ్శారదాయై
నమస్తే నమస్తే నమః

శ్రీనాథుని రచనలో ఎక్కడను మూలవ్యతిరేకము లేదు. కాని యధా మాతృకముగాదు. అది కవి సార్వభౌముని సౌందర్య రహస్యము. శ్రీనాథుని రచన సంస్కృత భూయిష్టముగ నున్న సంస్కృత మూలమునకు వన్నెపెట్టుటకే. చూడుడు ఈ దండకములో వ్యాసపరాశర శబ్దముల పరికల్పించుటలో గలిగిన సౌందర్యవిశేషము! ఇట్టిపట్టులే ముఖ్యములయినవి.

ఆంధ్ర సాహిత్య చరిత్రలో కనిపించు గాలివార్తలకు విలువేమి? ఏవోకొన్ని చాటువులు - శ్రీనాథుడెగతాళిగా విడిచిన చిన్న పద్యములు మాత్రము ప్రధానముగా జేసికొని శ్రీనాథునిపై బురద పూయుటకు యత్నింతురు. శ్రీ కందుకూరివారు శ్రీ ఆరుద్రగారు సాహిత్య చరిత్రలు వ్రాసిరి. వారి విహంగావలోకనలో శ్రీనాథుని ప్రాణములు కన్పింపలేదు. శాసనములలో సతమతమయిన శ్రీనాథుడు కనిపింపలేదు. రాజోద్యోగియై రాజదానములు చేయించిన విద్వాధికారి శ్రీనాథుడు చివరికి కర్షకుడై మరణించుటయా? శ్రీనాథ పోతనలకు శాంధవ్యమా? బ్రాహ్మణ మాన్యములకై శాసనములు వేయించిన రాజులు శ్రీనాథునికి మాన్యము లీజాలకుండిరా? ఇచ్చిన శ్రీనాథుని విషయమై శాసనాధారములు న్నవా? భారత దేశచరిత్రలో బ్రాహ్మణునకు మరణశిక్ష యున్నదా? మరి శ్రీనాథునికి శిక్షతో మరణమేమి?

ఇవి యన్నియు శ్రీనాథుని విషయమై పాఠ్యభూతములయిన ప్రశ్నలు. వీటిని చర్చించిన సాహిత్య చరిత్రకారుడు లేడు. కనుక శ్రీనాథుని విషయమై యింకను కావలసినంత వెలికి తీయవలసి యున్నది.

దానికి నీవుడనుగ్రహించుత !

శ్రీనాథుని

ప్రాణభూతమయిన

శృంగారము :

సాహిత్య విమర్శకుల

సంకుచితార్థములు

శ్రీనాథమహాకవి రాజభోగముల ననుభవింపుచు రాజాస్థానము లలో జీవితము గడపిన విషయము లంగీకరింపుచు నాతనిపైగల మిక్కుటమైన భక్తి పర్సిపత్తులచే శృంగారశీలము మొదలంట నంగీకరింపని వారి వాదము-కాదు శృంగారలోలుడై చాటువులమధ్య కనిపించు పామర శృంగార వాసనదవిలిన వ్యక్తియను వాదమును పరిశీలింప రెండును సత్యదూరము లనిపించెడిని. శ్రీనాథుని వీర శైవము - శృంగార జీవనము - బ్రహ్మోపాసనలు వ్యక్తిత్వము యొక్క పర్సిపుల్ల పరిమళ సంకేతములేగాని వేరొక అర్థము స్ఫురింప గల అవకాశము లేదు. పురుషార్థమయిన కామమును సరియగు రీతిని భోగించినచో ధర్మమోక్షము లబ్దువడునా? పాశ్చిమమతమే మనును? ధర్మార్థ కామమోక్షములను సమముగ ననుభవింపలెననియే గదా! అట్టి పురుషార్థ సౌధమునకు వర్ణాశ్రిమ ద్వారమొకటి-వర్ణాశ్రిమ రహిత ద్వారమొకటి నున్నదని విమర్శకులు గుర్తింపవలెను. వీరశైవమున వర్ణాశ్రిమవ్యవస్థకు తావులేదు.

శ్రీనాథుడు దేనిని వరించెను?

వాఙ్మయమూర్తియగు శ్రీనాథునియందు వీరత్వము కావ్య వీరము అహామహామికతో పెనవేసికొన్నవి. వీరశృంగారముల సాన్నిహిత్యము తక్కినవాటికన్న దృఢతరమయినది. కాని ధర్మ బద్ధుడయిన వీరుని శృంగారమెట్లుండును? దానికి శ్రీనాథుని శృంగారమే సాక్ష్యము. అది అమలిన శృంగారము.

శివశ్రీ తమ్మయ్యగారు శ్రీనాథుని శీలముపై వ్యాఖ్యానింపుచు శృంగారి కాడని సిద్ధాంతీకరించి వేటూరి-కందుకూరి

వంటి శ్రీనాథ వ్యతిరేక వాదుల దుష్టములయిన సిద్ధాంతముల మట్టు వెట్టిరి. కాని శ్రీనాథుని రసికత ననుమానింపబనిలేదనియే మా ఆభిప్రాయము. ద్రాక్షారామ వేశ్యలను వర్ణింపుచు శ్రీనాథుడు తన రసికతచెడకుండ - అట్లే వారు హీనులన్న దృష్టిరాకుండ వర్ణించెను. పైగా వారు ఉత్తమ నాయకీనాయక సంజాతులని వర్ణించెను. ఏ పండితుడైన ఈ శబ్దము వాడగలడా? మనకు పురాణాను వాదములు తెలుఁగు భారతము నుండియే ప్రారంభమైనవి. అనువాదకులు అందును స్పృశ్యాస్పృశ్య సిద్ధాంత జనులయిన పూర్వులందీ భావము మచ్చునకైన చూడగలమా? వారేమి ఈనాటి కవులవరకును లేరు. కనుక ఆనాటి సమాజము స్మృతికర్తలు - బ్రాహ్మణ వాఙ్మయ నిర్మాతలు-వ్యభిచారస్త్రీలుగా వర్ణించిన వేశ్యలకు. శ్రీనాథుడీ విశేషము వాడినప్పుడు మనమేమని అర్థము చేసికొనవలెను? అతని పాండిత్యము శాస్త్రవాద సంకులము కాదని, శ్రీనాథుని ముందువారు వెనుకవారు కూడ శృంగారిణులను వర్ణించిరి. కాని వారి దృష్టివేరు ఇతని దృష్టివేరు. వారి నాయకులు భోగించిన పిదప నాయిక లస్పృశ్య లైపోయిరి. భీమనాథుడు కరుణించి సేవలలో వారిని పునీతల నొనర్చెనేమో గాని వేరొకనాథుడు సంస్కరింపలేక పోయినాడు. తెలుగు దేశములో శ్రీనాథుని తరువాత వేరొక నాథుడు లేక సంఘసంస్కార పూర్వకమయిన వీరశైవ సాహిత్య భాండాగారము కరువు బోయినది.

నైషధీయ చరితమీతనిచేతిలో శృంగారనైషధమైనది. అందు నను ధర్మశృంగారమే! విరాగిశేఖరుడయిన పరమశివుని అంగాంగ వర్ణనలుగూడ శ్రీనాథుని వాణి కల్యాణ సుందరమూర్తిగ చిత్రించినది- ఆంధ్ర వాఙ్మయములో వైష్ణవ మాయలోగల శృంగారవర్ణనలు

శైవమున జూపుట కష్టము. కాని శ్రీనాథుని శివుడు - శివభక్తులు పరివారము - వీరము - శృంగారములు మేళవించిన ఉత్తమాదర్శ మూర్తులు - నలుడు చిరుతొండడు పండితారాధ్యుడు ఇత్యాదుల వర్ణ నలునుభక్తి శృంగార జీనితముల సమ్మేళనములకు కాశీఖండ భీమ ఖండ కథలు, సాక్ష్యములు.

శివపార్వతుల జంటను వర్ణించుటలో నీతని వర్ణనలు ఏ శివ కవియు చేయలేనివి.

చంద్రబింబానన చంద్రరేఖామౌళి
నీలకుంతల భారనీలగళుడు
ధవళాయతేక్షణ ధవళాభలాంగుడు
మదనసంజీవిని మదనహారుడు భీమ(అ2-147)

శ్రీనాథుని వర్ణనలలో

సానులనుపేర యప్సరశ్చందర్శిముఖలు (భీమ 1- 79)
సాని ఈశానియై మహోత్సవము నందు (భీమ 1-104)
దక్షపురి సానికూతులదవి లినాడు 1-110
సానివాడకరుగున్ 1-114
సాని పెండ్లి ఎప్పుడు 1-112
నిలింప.....సానికూతులు గొలువ 1-117
అవంశమ్మున సానికూతులయి 6- 78

ఇత్యాదులు కొందరిని పెడతోర్రివబట్టించినవి, అట్లే శైషధమున

కుతుకము నం గురంగ మదకుంకుమ చర్చవహించి నీలతో
హితరుచులై స్వయంభులయి యీహితసౌఖ్య
విధాయులైన యు
య్యతివ పయోధరంబులకు నర్థనిశా సమయంబునన్ సమం
చిత నఖకింశుకార్చనము సేసె మహీపతి భక్తి యేర్పడన్

దీనికి నిడదవోలు వారు సుందరమూర్తి యను శైవసమయము లోని కథను స్ఫురింపజేసిరి. కాని ఇట్టి శృంగారిక కథను మాత్రమే ఎందుకు స్ఫురింప జేసెను. కారణము కొంత శృంగార ప్రేమయే! కేవలము మతధర్మమె గాదు! ఒకదానితో నొకటి పెనవేసికొని పోయిన గుణము లెన్నో శ్రీనాథ మహాకవి కావ్యములందు చూడ వచ్చును. అందు శృంగార మొకటి-కాని అది మలిన మైనది కాదు. అతని నైర్మల్యము నెచ్చోటున నైన చూపవచ్చును. విమర్శకులు శీఘ్రవాదముల లోనికి పోయి శ్రీనాథుని ఛాందసు డనియో లేక పామర శృంగారి యనియో నిర్ణయింప నవసరము లేదనియే మా మనవి.

—: o :—

.....కంటికి నిదవచ్చునే,
సుఖంబగునేరతికేళి
జిహ్వాకున్ వంటక మిచ్చగించునే
.....వైరియుండినన్

అనిహెచ్చరించిన
శ్రీనాథుడు
వీరశైవసిద్ధాంత
ప్రత్యర్థుల నెట్లెదిరించెను ?

వ్యాసుడొక ప్రత్యర్థి.
ఆతనినిగూర్చి శ్రీనాథుడు
కాళీఖండ భీమఖండములలో
మిక్కిలి హృదయంగ మముగ
శిల్పించినాడు

కాని సాహిత్యావిమర్శకులమని
వాగ్యుద్ధారికిది అంద
లేదు ? ఎందులకని ?

ఇది శ్రీనాథుని ప్రాణమయ సాహిత్యగంధి

ఆంధ్రవాఙ్మయమున శ్రీహ్మణవాఙ్మయము అందును పాఱిక దృష్టిగలవారి రచనలే ఎక్కువ. ఆంధ్ర మహాభారత రచనము దొఱకొని నేటివరకును వ్యాసమహర్షి రచనలు - మహాత్మ్యములు అనువాదములుగనో పరిశంసాత్మకముగనో నుతింపుచు వ్రాయని కవి లేడు.

శ్రీనాథుడచ్చమైన ఉగ్రశైవుడని నుడివియుంటిని. ప్రతి పాత్రలోను సాహిత్యపు మలుపులోను ఈ భావమును మణికాంచన సంయోగముగ పొందుపఱచియున్నాడు. అక్కారణముననే శ్రీనాథునికి వ్యాసునిపై సీతకన్ను పడిపోయినది. కర్ణాటాంధ్ర వాఙ్మయములలో వీరశైవ మహాకవులు యుగకర్తలై మహాకావ్యస్రష్టలై విరాజిల్లిన విషయము చెప్పనక్కరలేదు. శ్రీనాథ మహాకవియు సంపూర్ణవీరశైవుడై వ్యాసుని పాఱికదృష్టికి గుందువడి తగిన విధముగ చిత్రించి శైవమనోహరము కల్పించినాడు.

యోజనగంధి నందనుడగు వ్యాసుడు జన్మచే హీనడయ్యు తపఃప్రధానముగ మహర్షియై వేదవిభజనము - అష్టాదశ పురాణ రచనము కాశీనివాసము-ధర్మప్రవచనములకు ఆదర్శమూర్తియై విరాజిల్లినాడు, కాని చివరికి తాను బ్రాహ్మణ గర్వమున కైఱియై పడిపోయెను. తపఃప్రభావము నశించెను. ఒకనాడు కాశిలో భిక్షదొఱకనందుకు కోపమునంది శపింపబూనెను. అంతియేగాదు శివునిపై చేయెత్తి 'నకేశవాత్పరందైవమ' నబోయెనట. ఇంకేమున్నది పరమేశ్వరుని ప్రియభక్తుడు నందికేశ్వరుడు వ్యాసుని చేయి తెగవేసెను. వ్యాసుని పతనము పూర్తియాయెను. పశ్చాత్తప్తుడై శైవభక్తుడై చరమ కాలముగడిపి కైలాససీమ జేరెనట. ఈ పతితుని చరిత్ర బ్రాహ్మణ

వాఙ్మయమున మసిబూసి మారేడు కాయవలె నల్లిబిల్లికబుర్లతో సరిగా దొఅకుటలేదు. ఈ తనికేమి సప్తర్షులకే బ్రాహ్మణత్వ మెట్లుగలి గెనో చూడుడు.

వేదములో పురుషుడనియు – విశ్వకర్మయనియు వర్ణింపబడిన పరమాత్ముని ముఖమునుండి ఆవిర్భవించిన వారే సానగాది పంచ ర్షులు. వారికి పరమాత్మ ప్రసాదితమయినది బ్రహ్మవిద్య. దాని నుండియే బ్రాహ్మణధర్మము యొక్క మొదలు. దానికి మరీచ్యాది మహాత్ములు తపస్సుచేసి మహర్షులై సానగాదులనుండి బ్రహ్మవిద్యను పొందిరి. అనగా ప్రాచీనతమ బ్రాహ్మణ్యము నుండి నవీన బ్రాహ్మ ణ్యము అధికారములు పొందిరని తెలిసెడిని. దీనినే చరిత్రికారులు ప్రాచీనార్యులు – నవీనార్యులు నని – ఆర్యులోక్కపరిగా భారతదేశ మున ప్రాకలేదను వాదమును లేపిరి. ఇట్టి నవీన ఆర్యసంధాతలలో వ్యాసుడు గూడ నొక విశిష్టవ్యక్తి. మనుమయాదులనుండి సప్తర్షులు బ్రాహ్మణ్యము నెట్లు పొందిరో తిలకింపుడు.

అస్మాకందీయతాం శీఘ్రం భగవన్ యజ్ఞశీలతామ్
యజనం యానంచైవ అధ్యయనా ధ్యాపనేతథా
దానంప్రతి గ్రిహ్ణాతి షట్కర్మాణి మహావిభో
భాషితంతు మయ స్తేషాం శ్రుత్వాతద్బ్రిమహర్షణ!
దాస్యామీతివచో దత్వాశక్యంకర్తున చానృతమ్
ఇత్యుక్త్వా సదదౌతేషాం షట్కర్మాణి మహావిభుః
ఋషిభిః తైర్గృహీతాని షట్కర్మాణి తదామయాత్
సంతుష్టామున యస్సర్వే ఆగచ్ఛంతుపునః పునః
తేషాం తత్సమయోదత్వా దుష్కృతామృషి కూటినాం

కోపేనమహాతావిష్ణుః శశాపబుషిసత్తకమ్
విషలంభవతామేత ద్బ్రాహ్మణ్యంమమ శాపతః
శాపదగ్ధాత్మ నా యూయమపూజ్యా భవితుమర్హాథ
ఇత్యుక్త్వాకోర్గిధ తామార్గిషు ః సలిలంతువిసృషువాన్
తత స్తేనై వశా పేన ముసయ ః సత్తపీడితా ః
దుః ఖితాస్తే సమాగచ్ఛన్ బ్రిహ్మాణమిదమబ్రిపిత్

బుషయఊచు ః॥

బ్రిహ్మాన్ మయస్యశా పేన పీడితావయమాగతా ః
తస్మానోద్యభయం దేవదాతుమర్హసి సువ్రిత

శ్రీ బ్రిహ్మోవాచ॥

కిమర్థం భవతాంశాపోదత్తస్తేన మహాత్మనా
ఋగ్వేతిచర్షయ ః సర్వేబ్రిహ్మాణ మిదమబ్రివన్
షట్కర్మాణి గృహీతాహావయంగత్వా దయాన్విత ః
దాస్యామీతిస దత్వాతు పున ః శాపముమోచహి
ఇతిఋగ్వేతతో బ్రిహ్మాతాన్బుషిన్ పునరబ్రివిత్
దోషస్తు భవదాంమధ్యే తస్మాచ్ఛాపం సదత్తవాన్
అత ః శాపవిముక్త్యర్థం గచ్ఛధ్వమృషిసత్తమా ః
విశ్వకర్మాణ మేవాతర్గితిసచ విదాస్యతి
ఇత్యుక్త్వాబుషయస్తేన బ్రిహ్మాణశ్శాప పీడితా ః
తదాసమేచ్య సర్వేచ విశ్వకర్మాణమగ్రిత ః

ఋషయఊచుः॥

శిల్పాచార్యాయదేవాయ నమస్తేవిశ్వకర్మణే
మనవేమయాయ త్వష్ట్రేచశిల్పిన్ ప్రజాపతేనమఃస
ర్వోత్తమో బ్రహ్మదేవస్తథాచ ఋషిమానవాఃస
నమస్కృత్వాతు చక్రిస్తే ప్రభూతాంస్తుతిమాదరాత్

శ్రీ బ్రహ్మోవాచ॥

విశ్వకర్మన్ మహాదేవ దేవదేవ మహాప్రభో
త్వమేవ సర్వలోకానామీశ్వరఃప్రభురేవచ
త్వమేవసాక్షాజ్జనకో భూతానామేవసత్తమఃస
సృష్టిసంహారకర్తాచ లోకానాంసర్వ కామదఃస
విశ్వకర్మా పరబ్రహ్మ విశ్వకర్మాహరోహరిఃస
విశ్వాత్మా విశ్వకర్మాచ సర్వకర్మనివారకఃస
త్వంతు రూపాణ్యనేకాని రజస్తమయుతానిచ
కృత్వాసృజాసిలోకాన్స్త్రీన్ జగచ్చ సచరాచరమ్
తస్మాద్విశ్వపతే రక్షైతాన్మృషిన్ శాపపీడితాన్
త్వాంవినాన్యగతిం దేవ నపశ్యామి జగత్త్రయే
ఇతిస్తుత్వా మహాదేవో విశ్వకర్మా జగత్ప్రభుఃస
మత్ప్రసాదాత్తుమునయఃస పూజ్యాభవితుమర్హథ
ఇత్యుక్త్వాఋషయస్తేన కృవయా విశ్వకర్మణా
శాపాద్విమోచితాస్తేతం నమశ్చక్రిఃపునఃపునఃస
విశ్వకర్మన్నమస్తేస్తు జగదనుగ్రహకారణ

పరిక్షతి పుంస్వారూపాయ సర్వపారిక్షత మూర్తయే
అమంగలవినాశాయ సర్వమంగలదాయినే
సర్వలోకవి నిర్మాతర్రి సాక్షిణే జగతాంనమ:
నమోనమో విశ్వకర్మన్నమస్తే స్తు తపోధన
తవపరిసాదాన్మహత: శాపేనతువిమోచితా:
శుద్ధావయంతు భవత: కృపయాదేవసత్తమ
అత: శీఘ్రంహిగచ్ఛామో నిజమార్గంజగత్పతిో
ఇత్యుక్త్వా ఋషయస్తస్మై నమస్కృత్వాపున: పున:
ప్రదక్షిణమకుర్వన్తే బ్రిహ్మణే విశ్వకర్మణే
మువారుర్మ హుర్నమస్కృత్వాస్తువంతి మునిసత్తమా:
యయుస్తత ఉదీచీంతు దిశంసమపేక్షితాం

శ్రీకృష్ణఉవాచ ॥

తస్మాత్ భారతయోవిప్రో విశ్వకర్మాణమేవచ
పంస్తుతే విశ్వకర్తారం స్వస్వాభీష్టమవాప్నుయాత్
భక్త్యాయుతో నరోయస్తు విశ్వకర్మాణమర్చయేత్
సంతతిస్తస్యలోకేత పూజ్యాభవతి భారత
ఇత్థంశ్రుత్వాతు కౌంతేయ: కృష్ణేనవినయాన్విత:
గదాంగృహీత్వాస యయౌయుద్ధాయసమితింజయ:
శ్రుత్వోతియయిదం దివ్యం రహస్యం ఋషిభి: కృతమ్
సనిష్పాపోవిశుద్ధాత్మా విశ్వకర్మ పరిసాదత:
పుత్రపౌత్రాభివృద్ధిస్యాత్ సుఖీచభవేద్ ధ్రువమ్
దేహాంతే విశ్వకర్మణ్యం సాయుజ్యపదమావ్నుయాత్

ఇతిశ్రీ

మహాపురాణేవైవస్వతే ఉత్తరార్ధే కృష్ణభీమసంవాదే మయకృతసప్తర్షి శాపవిమోచన కథాయాం విశ్వకర్మ స్తోత్రనామ షణ్ణవతితమోధ్యాయ :

(పరమాత్ముడయిన విశ్వకర్మను గూర్చి నప్తర్షులు తపమొనర్చి షట్కర్మాధికారమును పొందిరి. మరలమరల ఆశాపాశముచే గట్టువడి కోరికలు పెంచుకొనుచుండుటచే వారికి స్వామి మీబ్రాహ్మణ్యము బ్రిద్దలగునని శాపమిచ్చెనట. అంతవారు బ్రిహ్మనుజేరి మొర్రిక్కి తమగతిని వినిపింపగా మీరు మరల విశ్వకర్మ పరమాత్మనే నిష్కాములై ప్రార్థింపుడని హితబోధమొనర్ప వారు అట్లే చేసి తమ బ్రాహ్మణ్యము కలిలో నైదువేల సంవత్సరముల వరకు నిలుచునట్లు వరము పొంది విశ్వబ్రాహ్మణ భక్తులై చరించిరట)

ఇట్లే వ్యాసుడును కాశీనివాసియయ్యు శైవమతరహస్యములు తెలియక విశ్వనాథుని మహిమ లాలోచింపలేక పతితుడయిపోయిన నుట్టము - కాశీశ్వరుడు వ్యాసుని తట్టి - పాపపంకిలమైన జీవితము నుండి వెలువడమని హెచ్చరించిన తీరును - శ్రీనాథుడు తప్ప వేరొక కవి చిత్రింపలేకపోయెను.

ఓరి దురాత్మ ! నీవారమున్టింపచాలాస !
యోజనగంధి పుత్రి !
దేవరన్యాయ దుర్భావనాపరతంత్రి !
బహుసంహితా వృధాపాఠపఠన !
భారతగ్రంథ గుంభన పండితంమన్య !
నీవా ? మదీయపత్నికినశేష

కైవల్య కల్యాణ ఘంటాపథమునకుఁ
గాశికాపురికి నిష్కారణంబ
శాపమిచ్చెదనని యవాచారసరణి
నడుగు పెట్టినవాడ వహంకరించి
పొమ్మునిర్భాగ్య! మాయూరుపొలము
వెడలి ఎచటికేన్ శిష్యులును నీవు నీకుణంబ

అని ఈ పద్యములోగల చివాట్లు శ్రీనాథునివంటి మహాకవికి గాక వేరొకనికి తెలియవు. ఈనాటి వ్యాఖ్యాతలలో చాలమందికి పద్యములోని అర్థములే తెలియవుగదా! నిజమునకు శాస్త్రీయ మత చరిత్ర తెలియనిది దీనికర్థము చెప్పసాధ్యమా?

ఆంగ్లమున ఇతిహాసకావ్య (Epic) సృష్టియగు మిల్టను (Milton) మహాత్ముడు స్వర్గావరోహణకావ్యమున (paradise-lost) భగవద్విద్వేషియైన భగవత్సృష్టిలో పాపియైన విధమును సృష్టించమును పాపమయ మొనర్చు విధమును - జగత్సృష్టి మరియొక సృష్టిని సృష్టించి భూమి మీదనే స్వర్గమును సృష్టించెనను - క్రైస్తవ వాఙ్మయ రహస్యమును కావ్యమయ మొనర్చెను. అపాపి పేరు సాటన్. పాపి కాకముందు లూసిఫర్ (అనగా తేజోమయుడు) దేవు డతనిని వేర్పిమించుచుండెడి వాడట, చివరికి గర్వముపాత్రకి లూసిఫర్ సాటన్‌గామారెను. దేవుని రాజ్యమునకు ప్రతి రాజ్యమును నిర్మింప బూనెను. అపుడు దేవదూత వానిని నభోమార్గమునుండి పడత్రోసెను వాడు తొమ్మిది రాత్రిందివములుగా దొర్లుకొనుచు పాతాళ కుహరమున వడిపోయెను. కాని వాని ననుసరించిన పతితులమధ్యలో దైవవిద్వేషరాజ్యము స్థాపించవలెనని పాత్రికులాడెను.....ఇత్యాది

వర్ణనలలో మిల్టను మహాకవి పాపియగు శాటనుని ధీరోదాత్త తను శాదాత్మ్యమున వర్ణించెను. అట్టి విశేషములతోనే శ్రీనాథుడును మంచిపట్టుగ వ్యాసుని పతనము వర్ణించి చివరకి శైవఛేత్రి నివాస ముతో ఎట్లు వశ్చాత్తప్తుడై భక్తుడై తరింప గలిగెనో వివరించెను. ఛేత్రమహిమ లయినను కథను ముడిపెట్టి రసవంతముగ శిల్పించుటలో శ్రీనాథుని ప్రతిభ వ్యక్తము గదా!

కాశీఖండ భీమఖండములు సంస్కృత మూలములే గదా! శ్రీనాథు డనువదించెవే గాని వెలార్చిన విశేషమేమి? అని ప్రశ్నిం తురా? ముందే విన్నవించితిని. బ్రాహ్మణ వాఙ్మయమున విశిష్ట పురుషుడయిన వ్యాసుని పతనమును కీర్తించిన ఆంధ్ర కవులెందరు? అందును వాఙ్మయచరిత్రలో శివకవి పట్టికలలో ఛేరినవా రెందరు? వ్యాసునిపై వ్రేలెత్తి చూపగలిగిన ఆంధ్రకవి శ్రీనాథుడొక్కడే యని సమాధానము. కృత్యాదిని కవిస్తుతిలో వ్యాసాదుల స్తుతి యున్నను శైవకవిగామాత్రమే! భారవి బాణుడు-మయూరుడు ఇత్యా దులతో చేర్చి మాత్రమే! ఇట్టి విశిష్టదృష్టితోనె శ్రీనాథుడు వ్యాసుని చిత్రీకరించెను. తన వీరశైవమార్గమును చూపెను. వీరశైవ వాఙ్మయములో వ్యాసునిపాత్ర ప్రతినాయకపాత్ర దానినే శ్రీనాథ మహాకవి రసమయమొనర్చెను. కేవలానువాదకు లీవిషయము వ్రాయలేరు. వ్యాసుని ప్రతి నాయకత్వమువై దృష్టి యున్నప్పుడు మాత్రమే శ్రీనాథుని లేఖని ఎన్నికలో సౌందర్యము తెలియగలదు. లేకున్న అది కేవలము మామూలు కథయె. అదిచూడలేని వ్యాఖ్యాత దురదృష్టవంతుడు. శ్రీనాథునికి న్యాయము చేయలేడు.

ఈనాటి విద్వాధికారులు సాహిత్య
పాంసనులు విచ్చల విడీగ వాఙ్మయమును
కలుషితమొనర్చుచున్నారు.

ఆనాటి విద్వాధికారియగు శ్రీనాథుని పై
అసూయవెలుగ్రక్కుచు
వెలువడిన రచనమే

—"స్వర్ణహంస"

వీరశైవ వాసనలు తెలియనివారు
గూడ శ్రీనాథునిపై వ్యాఖ్యానింపగలరా?
శ్రీనాథుని ప్రాణభూతమయినీ
ఆద్వైతవ్యతిరేకశక్తి—కావ్యాముఖమున
శాక్తాద్వైతుల నెట్లు భంజింపగలిదో
విమర్శకులు గుర్తించిరా?

ఒక ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యుడు - ఒక తెలుగు ప్రొఫెసరు - ఒక సంస్కృత రిటైర్డ్ పండితుడు, ఆధునికుడైన రచయిత తెలిసిచేసిన రచన స్వర్ణహంస గ్రంథము. ఈ మువ్వురిలో శ్రీనాథునిపై ఏ మాత్రము అభిమాన మున్నను ఆ గ్రంథము వెలువడియుండెడిది గాదు. అన్నిటికిని మించి శ్రీనాథునిపై దెబ్బతీయవలె ననువాదము ఆ గ్రంథమున ప్రధానముగనున్నది. సరళమయిన తెలుగులో ఏవాక్యము నడువలేదు. పాండిత్యమునకు మించిన హుంకారములు - మసిపూసి మారేడుకాయ చేయు వాదములు గ్రంథము నం దంతయు నిండియున్నవి.

అందీ అధ్యాయములు గలవు.

భూమిక-ధ్వనిమథనము

8 శతాబ్దులనుండి మరుగుపడియుండిన మహారహస్యము

దమయంతి

శాంకర సంప్రదాయమును కాంతాసమ్మితముగ

చెప్పుటకవతరించినదే నైషధీయచరిత

నైషధంలో హంసధ్వని

హర్షనైషధమున నిక్షేపింపబడిన తిరస్కరిణి

చింతామణి మంత్రములు

శట్టహర్ష శ్రీనాథుల కారతమ్యము

హర్షనైషధ కావ్యప్రధానధ్వని.

అలంకారికుల వివాదములు తెలియునని చూపుటకు-రచయిత వలసినంత గారడి నుపయోగించినాడు. కాని చివరికి - పీఠికలో సంస్కృత పండితులన్న వారన్నట్లు హర్షుని ధ్వని కీవలసిన విలువ

యెంత? ఆ విలువ తెలిసినప్పుడు అవసర ప్రసంగముగ ధ్వనిపై వదలిన సామాన్యోపన్యాసమున కాగ్రింథమున స్థానమేమి? గ్రింథముతో సంబంధమున్నను లేకపోయినను రచయిత ధ్వని ప్రధానముగ శ్రీహర్షుని ప్రస్తావించినను శ్రీనాథునిపైననే ప్రహారము పరపుచున్నాడన్న విషయము ఆసాంతము చదివిన వారికి తెలియకపోదు.

8 శతాబ్దులనుండి మరుగుపడి యుండిన రహస్యము: తప్పు. శాక్తేయుల ఆడంబరములు సోమసిద్ధాంతులముందు చెల్లునా? హర్షుడు సోమసిద్ధాంతియే! [నైషధీయ చరితమున]. అతని భారతీ స్తుతిలో నిది స్పష్టముగ చెప్పినాడు. ఇక వ్యాఖ్యాత - మల్లినాథుడైనను పొరపాటే.

దమయంతి: పార్వతియే, శుద్ధ శైవ సామయిక. లలితా సహస్రినామములు - ఇంద్రజాల తంత్రములు ఇత్యాది శాక్తేయ వాఙ్మయ గ్రింథములకు తావులేదు. శాక్తేయులకు సతీత్వము తెలియదు. శివునితో కాపురము చేయగలశక్తి శాక్తేయ శక్తికిలేదు. ఆ శక్తి శివునిపై నాట్యమాడు నట. కావచ్చు. ధర్మ దూరులయిన శాక్తేయవాదులకు నైషధీయ పాతివ్రత్యము దెస నైన చూడగల శక్తిలేదు. కాళిదాసాదులు కీర్తించినట్లు శివపార్వతుల దాంపత్యము వాగర్థావివ సంపృక్తము. శాక్తేయవాదము చెప్పునట్టి శక్తి లేక శివుడు బేడను భావముల కర్ధము శూన్యము. పార్వతి సతి. ఆమె జన్మకు కారణము-ఆమె జీవితావాసము శివునియందె. అది పాతివ్రత్య ధర్మముయొక్క మహోన్నత శిఖరము. దీనిపై వ్యాఖ్యానించుటకు మనువులు - శంకరాచార్యాది విశిష్టమానవ మాత్రుల రచనలు-వాఙ్మయము చాలునది కాదు. అందుకే అది సనాతన దాంపత్యము. శాక్తాద్వైతులు పలాయనము చిత్తగింతురు గాత! శ్రీనాథుడీ రహస్యమెరుగును.

అదేమి శ్రీహర్షుడే తెలిసికొన గలిగెను. అందుకే ఈ విమర్శన జన్మము తెలిసియే నైషధమున నలుడు ఈశ్వరుని అంశావతారమను విషయమును స్థిరపరచెను.

నలుని జీవునిగా భావింప దగిన ఆధారమేది?

ఈశ్వరాంశ కలవాని భార్య ఎవరు? తప్పక పార్వత్యంశగల స్త్రీయే! ఆమెయే దమయన్తి. వ్యాఖ్యాతలు సంస్కృత-తెలుగులలో ఎంత ఘోషించినను మారుటకు వీలులేదు. ఇంతకు మించి మంత్ర-యోగ-వేదాంతముల రహస్య మేమున్నది? ఉన్న దేదియో అది పరమ మాహేశ్వర సేవకులు మాత్రమే అనుభవింపగల శివయోగమే!

శాంకర సంప్రదాయమును కాంశా సమ్మితముగ చెప్పుట కవతరించినదే నైషధీయ చరిత:

దీనికి ఆధారములేదు. హర్షుడు సర్వశాస్త్రీయ పాండిత్యమును చూపెను. అందువలన అద్వైతవాదుల భావములు కూడ చూడవచ్చును. అంతియే గాని అద్వైతమే ప్రధానముగ వ్రాయలేదు. వ్రాసినచో భారతీ స్తుత్యాదులలో అద్వైతులకు స్థాన మేల కల్పింప లేదు? అంతకు మించి ఈ వాదములకు వ్యతిరేకము లయిన శూన్య వాద-సోమసిద్ధాంతముల నేల ప్రస్తావించెను? కనుక మల్లినాథాదుల వాదములే నిరాధారములు. ఇక నీ తెలుగు రచయిత ఎక్కడ?

నైషధంలో హంసధ్వని: శైవధ్వనియే, ఎక్కడను శాక్తేయధ్వని గాదు. ఎరుపు, నలుపు. సూర్యతేజము, స్వర్ణతేజము ఇత్యాది శబ్దములపై శాక్తేయ వాఙ్మయమే గాదు వీరశైవ వాఙ్మ

యము కూడ పనిచేయును. ఆ శ్లోకము లన్నియు సూత్రి వాఙ్మయము వలె ఎవరి ముక్కుసూగటి వారు చెప్పికొని పోవుటకు వీలయినవి. అంత మాత్రమున అవి హర్ష భావ సూచనములని అనలేము. శాస్త్ర పాండిత్యములో ఆనేక శబ్దములు వివిధ రీతులలో వాడినప్పుడు కేవలము శాక్తేయముగ మాత్రి మేల అన్వయింపవలెను? ఇది దుర్వ్యాఖ్యాతలు పాఠకులను తప్పుతోవ నడిపించు మార్గము. కేవల మూహాచిత్రిము.

హర్ష నైషధమున నిక్షేపింప బడిన తిరస్కరణీ చింతామణీ మంత్రిములు: ఏమాటను ఏమాటకో అన్వయించుట కేవల మూహా చిత్రిము. రచయిత స్పష్టము చేయలేదుగనుక తనమాట కది వ్యంజనా మార్గమా? నైషధీయ చరితమనగా జీవుని చరితయా? తప్పు. నైషధుడు ఈశ్వరాంశుడు. శివుని అంశావతారము యొక్క చరిత్ర. పరమ పవిత్ర యొక్క చరిత్ర-వీర మాహేశ్వరాచార ప్రధానము. తిరస్కరణీ-చింతామణీ మంత్రిములు వ్యాసుడు లెరిగినవే. వ్యాసుడు గూడ భారతములో చెప్పినపుడు లలితా సహస్ర నామములు మొదలగు శాక్తేయ పుస్తకములు చూచి వ్రాసెనా? లేనప్పుడు హర్షుడు కేవలము తన పాండిత్య ప్రదర్శన కోసము తిరస్కరణీ చింతామణీ మంత్ర ప్రభావములను పెంచెనని చెప్పవలెను. కావ్యము గనుక, పాండిత్య ప్రదర్శన గనుక కొన్ని భాగములు శాస్త్రసంకేత మలయినంత మాత్రమున అదియే అన్నిటికి చెల్లునా? తిరస్కరణీ-చింతామణీ మంత్రిములు శైవములు కావని ఎటను లేదుగదా!

కట్ట హర్ష శ్రీనాథుల కారతమ్యము. శ్రీహర్షుడు-శ్రీనాథుడు వీర మాహేశ్వరాచారము పేర్మించు దాక్షిణాత్య భావముగల

కవులు. శాస్త్రీయ పాండిత్యమున అందెవేసిన చేతులు. ఒకరి భావము లపై ఒకరికి భేదము లేనివారు. శైవసరస్వతి నుపాసించినవారు.

అసలు చింతామణి మంత్రినునకు అర్థము శివుడే! ఇద్దరు దాని నుపాసించిన వారే.

అవామావామార్ధే సకల ముభయాకార ఘటనాత్
ద్విధాభూతం రూపం భగవదభిధేయం భవతి యత్
తదంతర్మంత్రిమే స్మరహరమయం సేందుమనులం
నిరాకారం శశ్వజ్జప నరపతే సిద్ధ్యతుసతే!

సకలంబై హిమరుక్కళాభరణమై సవ్యాప సవ్యార్ధయు
గ్మకరూపంబయి శైవమై గతకళంకంబై శివంబై యుపా
సక చింతామణి యై ప్రసిద్ధ భగవచ్ఛబ్దాభి ధేయార్థమై
యొక మంత్రింబు మదీయ మొప్పునది నీ కుర్వీశ యేనిచ్చితిన్.

ఇందు "స్మరహరమయం" అన్న ఒక్క శబ్దము చాలును, శ్రీవిద్యావాదులకు చోటులేదని చూపుటకు. వారు కామేశ్వరైక్యనమః అని అందురు. అదిశైవు లంగీకరింపరు. హర్షు డందుకే ఈ శబ్దములో తన శుద్ధశైవము చూపెను. హర్షుడు నిరాకారం అనుటలో శూన్య వాదమును పొడిగి నాడు. పంచబ్రహ్మోపాసకుల భాషలో శివుడు శూన్యుడు. దానిని శ్రీనాథుని బ్రహ్మోపాసన యన్న శీర్షికలో వివరింతును. హర్షుని చింతామణీ మంత్రినునకు శివు డనియే భావము. శాక్తేయమును వెదుకుట నేల విడిచిన సాము. వీరిద్దరి కవిత్వమునకు ప్రాణ మయినది శైవమే. హర్షనైషధ కావ్యప్రధాన ధ్వని, గూఢధ్వని. మంచినారికేళ పాకము. నారికేళ పాకములో

ధ్వని యెంత ప్రధాన మయినను సాహిత్యమున దాని స్థానమునకు వాద్దులున్నవి. కాళిదాస భవభూత్యాదుల ప్రయోగము హర్షభట్ట ప్రయోగము-ఎవరిది మంచిది? ముందువా రెందుకు ప్రథములయిరి? ఆ ధ్వని తెలియుటయే గాక వాడుటలో గూడ లాలిత్యము చూపిరి. హర్షుడంతగ అందుకొనలేక పోయెను. కనుక కాళిదాసాదుల కన్న వెనుకపడి పోయెను. ఇది గ్రహింపక పెరిగిన గ్రంథమే స్వర్ణహంస.

ప్రాణములకు ప్రాణము బ్రహ్మము

బ్రహ్మోపాసనమే మోక్షసాధన

దానికి శ్రీనాథు

డనుసరించిన మార్గమేమి ?

దీనిని గుర్తించుటకు

ఆంధ్ర సాహిత్య వ్యాఖ్యాతలు

పడిన పాట్లేమి ?

శ్రీనాథుడు వీరశైవుడయినను బ్రహ్మోపాసన మొనర్చెను. ఎట్లు? ఉత్తమమయిన శాస్త్రీయ పరిభాషలో అందరు దేవతలు బ్రహ్మము నుండే వెలువడిరి. అతడు సచ్చిదానందమయుడు. శుద్ధ నిర్గుణ రూపుడు. సాకారనిరాకారముల కాధారభూతుడు. దీని నాధారము చేసికొనియే ద్వైతాద్వైత విశిష్టాద్వైతము లేమి. సకల సేశ్వర వాదులు తమ భాష్యములలో తము తమ ఇష్టదైవములను బ్రహ్మముతో నన్వయించి వారి వారి భక్తి ప్రపత్తులు వెలువర్చు కొనిరి. వీరశైవవాదులు శక్తివిశిష్టాద్వైతమను పేర బ్రహ్మ సూత్రాది సూత్ర గ్రంథములకు వ్యాఖ్యానములు వెలయించిరి. శ్రీకరుడు-సోమనాథుడు-విశ్వేశ్వర శివాచార్యుడు-నీలకంఠపండితులు మొదలయినవారు వీరశైవ ప్రస్థానత్రయ భాష్యకర్తలని ప్రసిద్ధము. వారి గ్రంథములు లభించుట లేదు. పాలకురికి సోమనాథుని రచనలు మనకు కొన్ని దొరుకుచున్నవి. అందులో సామాన్య వీరశైవ పండితుల లోతులు చూడవచ్చును. కాని శ్రీనాథుని వీరశైవ మంతకంటె లోతయినది.

మది శంకింపకు మన్న! మావలన ప్రేమ స్నేహ వాత్సల్య సంపద పాటింపకుమన్న! నాలుకతుదిన్ పంచాక్షరీ మంత్రమున్
బదిలం బొప్పఁబఠింపుమన్న! పరమ బ్రహ్మార్థ సంసిద్ధి యి
య్యది సుమ్మన్న! యనుంగునందన! సిరాలా! వీరశైవ వ్రతా!

అని తలిదండ్రులచే పసిపాపడగు సిరాలుని ఆజన్మ వీరశైవ వ్రత మగ్గించెను. ఈ మధ్య "కావ్య పరిమళ" మన్న గ్రంథములో శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు-ఇంద బ్రాహ్మణము నింధనముగా

గొని శ్రీనాథుని వీరశైవముపై పొగ కాజవేసిరి.

శ్రీనాథుడు ప్రతిచోట శివార్చనా రతిని వ్యక్త పఱచుచు పంచ బ్రహ్మమంత్రిముల నుదహరించెను.

అసలు వీరశైవ సిద్ధాంత ప్రకారము ముమ్మూర్తులలో నొక డయిన బ్రహ్మకు శివునకు సఖ్యమేలేదు. శివుడే బ్రహ్మ ముఖమును ఖండించి చతుర్ముఖునిగా నొనర్చెను. అందుకే వీరశైవమున [ముమ్మూర్తులలోని] బ్రహ్మకు స్థానము లేదు. మరి శ్రీనాథుని పంచ బ్రహ్మమెవరు ?

ఇది పాలకురికి సోమనాథాదులు గూడ సూచింపని విషయము. ఈ మంత్రిమున నత డెంత పారవశ్యమందెనో ఎవరి కెఱుక? అందుకే అతని కావ్యములలో భక్తులు పంచ బ్రహ్మ మంత్రిమెట్లు పఠించిరో చూడుడు.

పంచబ్రహ్మ షడంగ బీజ ముఖర ప్రాసాద పంచాక్షరీ
చంచన్మంత్రి పరంపరా పరమ నిష్ఠాతత్పరత్వంబునన్
మంచుంగొండ యనుంగుఁబెండ్లికొడుకున్

మధ్యాహ్న కాలంబునే
వించున్ నిర్జర రాజసూనుడు మనోవీథీనదార్యాసతన్

[హర ఆ. 7-వ 33]

పంచబ్రహ్మ షడంగ మంత్రిములతోఁ గ్రీసాద పంచాక్షిరిన్
బంచాస్యున్ బహుబిల్వ పత్రిముల నభ్యర్చింతు రవ్యగ్రితన్

మంచుంగొండ యనుంగుఁ బెండ్లికొడుకున్ వర్ణింతురేఁగ్రతన్
జంచద్వేద పురాణమంత్రిముల నిష్టాయుక్తిన క్తంచరుల్.

(భీమ ఆ. 4 ప 103)

చంచల్లీలలహస్తకంకణమణి చ్ఛాయల్ పిసాళింపఁబూ
జించున్ వేమమహీవిభుండు వనరాజీవంబులన్ గల్వాలన్
కాంచత్కాంచన పుష్పకేసరములన్ ప్రాసాదపంచాతురిన్
మంచుంగొండ యనుంగుఁబెండ్లికొడుకున్ మధ్యాహ్న
కాలంబునన్

(కాశీ ఆ. 1 ప. 40)

పద్మాసనస్థుఁడై కావించె మానసకమల కర్ణికయందుఁగాలకఁథుఁ
బంచాస్యమోక్షజపించేఁ బంచబ్రహ్మపంచాతురంబులఁ
బరమ నియతి

భక్ష్యభోజ్యాదిక బహుపదార్థంబుల నసమాతునకునుపహారమిచ్చె
రాజదేవోపచార పరికారంబులనతిభక్తి గొలిచె రాజార్థమౌళి
మంత్రిపుష్పంబుబెట్టె మన్మథవిరోధి మూర్ధభాగంబునందు
సమ్మోదమెసగ

నవనిసంస్పృష్ట నకలాంగుఁడగుచు మ్రొక్కెనిఖిల లోకైక
భర్తకు నిషధరాజు

శృం. నైషధ (8-110)

అక్షే సంస్కృత వీరశైవవాఙ్మయమున పంచస్తవి లో నొకటైన
మహాణమున దీని బీజములున్నవి.

పంచబ్రహ్మోపడంగ బీజముఖర పాత్రిసాదపంచాతురీ
వ్యోమవ్యాపి పురస్సరేషు మనుషుపౌత్రిధిః కుతోమాదృశామ్
ఓంకారాదిన మోంతముదిత భవన్నామావళీ కల్పితం
సర్వంమంత్రితయా పరిభో! పరిణమత్యంతర్బహిర్యోగతః

కాని ఇంతకన్న పూర్వీనమయినది తైత్తిరీయ పంచబ్రహ్మోప్ప పసిషత్తు. దాని పైస్మార్తశైవులు చేయివేసిరి. కాని అది వీరిద్దరికి నందునదిగాదు. చతుర్ముఖ బ్రహ్మాకు వీరశైవ శివునకు చుక్కెదురని చెప్పితిమి గదా!

వైదిక వాఙ్మయములో పంచముఖులయిన పూర్వీన దేవతలు ముగ్గురు మాత్రిమె, విశ్వకర్మ. గాయత్రి. శివుడు. పంచముఖుడయిన విశ్వకర్మపరమేశ్వరుని ప్రథమాననము నుండి పరమ శివుడుదయించెనని పురాణములు చాటుచున్నవి. అందులకే శివునికి గూడ పంచముఖములు గలిగెనట. రుద్రమూర్తికిని విశ్వకర్మమూర్తికిని అభేదము చెప్పుచు వెక్కు వేదమంత్రిములు, ఉపనిషద్స్తోత్రిములు పురాణసూక్తులు దొరుకుచున్నవి. విశ్వకర్మ పరమేశ్వరునికే పంచబ్రహ్మమూర్తి యనియు విశ్వబ్రహ్మమూర్తి యనియు నార్ష వాక్యము.

(యజుర్వేద అష్టక 4 పన్న 3 ఆను 2)

శాక్వరైవతాభ్యాం విశ్వకర్మాఋషిః -అనియు

యోదేవానాం ప్రథమం పురస్తాద్
విశ్వాధిపో రుద్రోమహర్షిః
హిరణ్యగర్భం పశ్యతజాయమానగ్ం
సనోదేవ శుభయాస్మ్ర శ్యాసంయునక్తు

జ్ఞాత్వాశివం సర్వభూతేషు గూఢం
విశ్వస్యైకం పరివేష్టితారం
జ్ఞాత్వాదేవం ముచ్యతే సర్వపాశై
రేష వేదో విశ్వకర్మామహాత్మా

—తైత్తిరీయ ఐతరేయ శ్వేతాశ్వతరములు

ఏషదేవో విశ్వకర్మామహాత్మా
సదాజనానాం హృదయే సన్నివిష్టః
హృదామనీషామన సాభిక్లృప్తో
యఏతద్ విదురమృతాస్తేభవన్తి -అనియు

లింగపురాణమున

పంచబ్రహ్మమయేనాధ పంచావరణయుతేనచ
శక్తిపాతం విధాయాధ సమ్యక్ జ్ఞానాభివృద్ధయే
పీఠస్థితే భిషక్తేచ గంధపుష్పాది పూజితే
జలాధివాసనాద్యైశ్చ సంస్కారైః పాశ్యసంస్కృతే
..... ఇత్యాది

ఇత్యాదిక్రియలును లింగధారణవిధిలో పంచబ్రహ్మోపాసన ప్రాముఖ్యము తెలుపుచున్నవి. అట్లే ఆంధ్రలింగపురాణమున.

" పరమేశ్వరుండష్టమూర్తుల ధరించుటయగాక పంచబ్రహ్మ
స్వరూపుండని
యుఁబెద్దలు వచింతురు. పంచబ్రహ్మోపాసనంబు గావించు
నడుండు
శశాంకశేఖరునకు ముఖ్యుండగు....." (పే. 246)

అని శివునకుగల పంచముఖములు వర్ణించును. శివశ్రీ బండారు తమ్మయ్యగారును పంచబ్రహ్మమంత్రార్థము వివరింపుచు కేవలము శివుని పంచముఖముల పేర్కొచ్చిరి. ఐదుముఖము లున్నందుకే బ్రహ్మత్వమా ? శివునకు - చతుర్ముఖ బ్రహ్మకు సామ్యము కుదురదు. పంచముఖుడయిన విశ్వకర్మకును పంచముఖుడయిన శివునకు అభేదము ప్రతిపాదింపబడినది. అనగా ప్రాచీన మయిన విశ్వకర్మ సంప్రదాయమునకును శైవమునకును సంబంధము స్పష్టము చేయుచున్నది.

పాంచాలానాంచ సర్వేషా మాచారోప్యధ గీయతే
అష్టాంగయోగః షట్కర్మ పంచయజ్ఞ ఇతిశ్రుతిః
యజనం యాజనంచైవ తథాచాధ్యయనం స్మృతం
అధ్యాపనం తతఃపోక్తం తథాదాన ప్రతిగ్రివా ః
స్నానం సంధ్యాత్రికాలేషు చాగ్నిహోత్రం తథైవచ
షట్కర్మాణ్యేవమేతాని పాంచాలానాం స్మృతానిచ
నిత్యనైమిత్తికం కర్మ ద్విజాతీనాం యథాక్రమమ్
పితృయజ్ఞం భూతయజ్ఞం దేవయజ్ఞం తథైవచ
నృయజ్ఞం బ్రహ్మయజ్ఞంచ పంచయజ్ఞాశ్చరంతియే
ఏవంత్రివిధమాచారం కర్తారస్తే ద్విజాతయ ః

అని శైవాగమమునను

శిల్పోత్పత్తిం ప్రవక్ష్యామి శృణుషణ్ముఖయత్నతః
తదంగేషుచ సంభూతాః పుత్రాః పంచజటాధరాః
హస్త కౌశల సంపూర్ణాః పంచబ్రహ్మరతాః సదా
పాణిస్థాపక సంజాతా మమతుల్యాశ్చ శిల్పినః

సంధ్యాత్రియం పరికుర్వంతి స్నానదానాది తర్పణం
వైశ్వదేవం బలిదానం షట్కర్మాణ్యపి శిల్పినాం
శివార్చన రతానిత్యం జపహోమాది కర్మసు
ఏవంవిధా క్రియాఖ్యాతా శిల్పినాంచైవ శంకర
విశ్వకర్మపరాణాంచ బ్రిహ్మవిష్ణుశివాత్మనాం
తత్రిసూత్రిసమాఖ్యాతం విశ్వసూత్రిం స్వయంభూవా
పాత్రిసాదభువనాదీని లింగస్థాపనమేవచ"-అని

స్కందపురాణ పత్రికాసఖండ - సోమనాథమహాత్మ్యమునను

అధర్వణవేదస్యోపవేదః శిల్పవేదః పరికీర్తితః
తస్మాదాధర్వణాః పోక్తాః సర్వేశిల్పిన ఏవచ -అని

శైవాగమ స్మృతియందును

అధర్వణస్యోపవేదః శిల్పవేదః పరికీర్తితః-ఆని కాపలాగమము నందును ఆచార్యత్వము శిల్పికేయని సుపత్రిభేద, కారణాగమము లందును చెప్పబడియున్నది. వీరశైవచంద్రికలోని పంచబ్రిహ్మమంత్రి ములకు వశిష్టపురాణములోని [అధ్యాయ 8- పృధువశిష్టసంవాద]

విశ్వకర్మాపరబ్రిహ్మ జగదాధార సూత్రికః
తన్ముఖాశితు వైపంచ పంచబ్రిహ్మత్యుదాహృతమ్

అను వాక్యమన్వయ మగుచున్నది. అట్లు శివుని సంప్రదాయము విశ్వబ్రిహ్మ సంపత్రిదాయము నుండి వెడలినసంగతి తెలియుచున్నది. ఇదిగాక కేవలము అరణమంత్రిములతో అసలు అర్థము నెగుర వేయువాడి, నేలవిడిచిన సాము నేమనవలె ?

శ్రీనాథుడీ మంత్రిము జపించి తరించెను. ఈమంత్రిము లోని విశిష్ట మాధుర్యము లోతులు తెలిసియే శ్రీనాథుడు ప్రియోగించెను. తెలియని పాలకురికి సోమనాథాదులు దీనిజోలికి పోలేదు. అదియే శ్రీనాథుని శాస్త్రపాండిత్య వైదుషిలోని వైశిష్ట్యము. ఇట్టి సంపద్రాయ సంపద వెలివోసిన శ్రీనాథుని వాణిధన్యము, దాని నారాధించువారు ధన్యులు. ఆంధ్ర సాహిత్య జిజ్ఞాసువులకి మర్మములు తెలిసి పరబ్రహ్మ నందము నందుదురు గాత !

ఇతి

శ్రీ :

అనుబంధములు

Blank Page

1. పర్ణవసరస్వతి

2. చంద్రభూషక్రియాశక్తి రాయలు

3 బ్రహ్మవిద్యాచార్యులు

4. పంచబ్రహ్మము

I

శృంగార నైషధము కావ్యాదిని సరస్వతీ ప్రార్థన.

సింహాసనము చారుసితపుండరీకంబు
చెలిక తెజలువారు పలుకు చిలుక
శృంగారకుసుమంబు చిన్ని చుక్కలరాజు
పసిడికిన్నెరవీణ పలుకు దోడు
నలువ నెమ్మోము దమ్ములు కేళిగృహములు
తళుకుటద్దంబు సత్కవుల మనసు
వేదాదివిద్యలు విహారణస్థలములు
చక్క నిరాయంచ యొక్కరింత
యొపుదునేదేవి కాదేవి యిందుకుంద
చందనచందన మందారసారవర్ణ
శారదాదేవి మామకస్వాంతవీథి
నిండువేడుక విహరించు చుండుఁగాత (1-5)

భీమఖండ ప్రారంభమున

రాజీవభవుని గారాపు బట్టపుదేవి
యంచ కాకా నెక్కు నలరుబోణి
పసిడికిన్నెరవీణెఁబలికించు నెలనాగదువాల్గు విద్యలపట్టుగొమ్మ
యీ రేడు భువనంబు నేలుసంపతిచేడె
మొలకచందురుఁదాల్చు ముద్దరాలు
వెలిచాయకొదమ రాచిలుక నెచ్చెలికత్తె
ప్రణవపీఠికనుండు పద్మగంధి మందరాచల కందరా మధ్యమాన
దుగ్ధపాథోధి లహరికాధూర్త యైన

లలితసాహిత్య సౌహిత్యలక్ష్మి నొసఁగు
వరదయై మాకు వినతగీర్వాణి వాణి.

కాశీఖండ ప్రారంభమున.

కంఠపీఠిక నోంకార ఘంట మెఱయ
జెలగు గావుత మన్మన శ్రేత్రసీమఁ
గవికుటుంబంబు పాలిటి దివిజసురభి
జల సంభవుబోటి భాషావధూటి

చూచితిరా శ్రీనాథుని సరస్వత్యుపాసన. ప్రతి కావ్యాదిని సరస్వతిని శైవసరస్వతిగా వారాధించెను. శైవదేవతలకు మాత్రమే చంద్రరేఖాధారణము సహజము. తన వర్ణనలలో సరస్వతినిగూడ శ్రీనాథుడు శైవదేవతగ తీర్చిదిద్దినాడు.

అంతియెగాక పరమోత్కృష్ట మయిన ప్రణవతత్త్వము లోనికి దారులు వేసినాడు. సరస్వతీ దండకములో (పుట 14)

భుగ్వా వోంక్రియా మంత్రరాజస్య తద్బిందునా చిత్రకం ఫాలభాగే తదర్ధేందునా తే విరించిర్ —అని చెప్పుటలో సౌందర్యము నిజముగ అపాతరమణీయమె.

కపిలగీతలలోకూడ పరమాత్మ పంచముఖుడనియు, ఆ పంచ తత్వమె ఓంకారమున నున్నదనియు చెప్పబడినది.

శ్రీనాథుడీ సరస్వతి కనుబొమలు ఓంకారము లోని రెండు వంకలుగను మూడవవంక నొసటి ఫాలచంద్రుడుగను బిందువు బ్రహ్మముగనుచెప్పి తత్వమననము కల్పించెను. కనుక ఓంకారమయు డయిన పరబ్రహ్మరూపము శబ్దమున చిత్రించునపుడు గూడ పంచ ముఖుడని పిరి భావము. ఈ భావముతోనె శ్రీనాథుడు సరస్వతిని జపించి తరించెను.

II

"చంద్రభూషకీర్యాశక్తి రాయల యొద్ద
పాదుకొల్పితి సార్వభౌమ బిరుద"

ఎవ రీ చంద్రభూషకీర్యాశక్తి రాయలు?

"ఈ కనకాభిషేక సమయమున శ్రీనాథునకు దేవరాయల ఆస్థానమునఁ గవిసార్వభౌమ బిరుదమును (అదివఱకు డిండిమ భట్టార కుడు వహించినది) పాదుకొల్పినది "చంద్రభూషకీర్యాశక్తి రాయలు" అని యనంతరము శ్రీనాథుడు రాచకొండలో రావు సర్వజ్ఞసింగ భూపాలుని యాస్థానమందుఁ జెప్పిన చాటు పద్యము లవలనఁ దెలియుచున్నది. ఈ చంద్రభూషకీర్యా శక్తి రాయ లెవ రనునది యిదమిత్థముగ నింతవరకుఁ దెలియ కాలేదు. వీరశైవ పంచాచార్య సింహాసనములలో నాల్గవది యైన శ్రీశైలపండితారాధ్య జగద్గురుని సూర్యసింహాసనము నధిష్ఠిం చిన పూర్వగురువుల చరిత్రమును హోసూరు పురవాసి పుల్లకవి యను నతడు క్రీ. శ. 1800 ప్రాంతమున "శ్రీశైల పండితారాధ్య చరిత్రము" అనుపేరితో నే డాశ్వాసముల ప్రబంధముగా రచించి యున్నాడు. ఈకావ్యము ప్రస్తుత మా సూర్యసింహాసనాధ్యక్షు లయిన జగద్గురు మహాస్వాములచే 1954 సంవత్సరములో బెంగుళూరులో నామున్నడితో ప్రకటిత మైనది. అందు ప్రకటిత మైన యనుబంధము లలో తొమ్మిదవ యనుబంధము నందలి పట్టవల్లరిలో నీ పీఠము నధిష్ఠిం చిన జగద్గురువు క్రీ. శ. 1437-1450 నడుమ చంద్రభూషణదేవ ఒడ యరు శివాచార్యులు అని తెలియుచున్నది. ఈయన తఱచు విజయ నగరమున రాజగురువుగ రాజాస్థానమునసే యుండుచుఁ దుదకు

పంపావిరూపాక్ష క్షేత్రమునసే శివైక్య మయ్యెనట. ఆయన సమాధి యిప్పటికి నచ్చట నున్నదని తెలియుచున్నది ఈ జగద్గురు పీఠమునకు సంబంధించిన మూలమఠములు నేడు మైసూరు రాష్ట్రమున బాగేపల్లి తాలూక గూళూరు నందును, అనంతపురము జిల్లాలోని సిడుమామిడి (ధర్మవర సమీపమున) యందును నెలకొనియున్నవి. వానిలో నిడు మామిడి మఠములో చంద్రభూషణదేవ యొడయరు మఠమునకుఁ బ్రసక్తించిన ఈ క్రింది శిలాశాసన మున్నది. ఆ మఠమున బసవేశ్వర విగ్రహము స్థాపించుచు లిఖించిన శాసన మిది.

—శుభమస్తు కాళయుక్తి సంవత్సరద శ్రావణ శు॥ ౧౦ శ్రీ మహారాజ గురుమండలాచార్య శ్రీచంద్ర భూషణదేవ యొడ యర నిడుమామిడిన సంస్థానదలి అరియమరసన మగబాబరసను ప్రతిష్ఠమాడిన బసవదేవరాజదేవరు మంగళమహాశ్రీ.

ఈ శాసనకాలము క్రీ. శ. 1-5-1438 తో సరిపోవుచున్నది. అది ప్రౌఢదేవరాయల కాలమే గదా! కన్నడ భాషలో ఒడయఁడు అనుదాని బహువచన రూపమే ఒడయరు. అనఁగా నాయకుఁడు ప్రభు వని యర్థము. దానిచే శ్రీనాథుడు పేర్కొనిన చంద్రభూష క్రియాశక్తిరాయలే చంద్రభూషణదేవ ఒడయరే కాదగు ననినా యభి ప్రాయము. చంద్రభూష క్రియాశక్తి రాయ లెవరు? అను పేరితో భారతిలో (వెనుక) నేను ప్రకటించిన వ్యాసమును జిత్తగించునది. క్రియాశక్తి మఠములుగూడ నానాడు జగద్గురు శ్రీపండితారాధ్య పీఠమునకుఁ లోబడి యుండవచ్చును. కీర్తిశేషులు మిత్రులు మల్లంపల్లి సోమశేఖరశర్మగారు కొల్లూరి హర్షవర్ధనశర్మగారు నా యీ నిర్ణయము నామోదించిరి."

శ్రీనాథ మహాకవి -వేజీ 111-113.
విమర్శకాగ్రేసర శివశ్రీ బండారు తమ్మయ్యగారు

"ప్రభుని దృష్టిలో ఒక్కసారి విద్యానగర నిర్మాణము తళుక్కున మెఱసినది. మహమ్మదీయ దండయాత్రలలో కాకతిరాజ్యము పతన మైనది. యదువంశ ఋతిక్కులగు హరిహరరాయ బుక్కరాయ సోదరులు విజయనగరాంధ్ర సామ్రాజ్యమును సంస్థాపించినారు. విద్యారణ్యస్వామి ఆదేశముచేత అయన తపఃఫలముగా, గాయత్రీ పీఠాధిపతి పదము నందియున్న నాగనస్థపతి వాస్తుశిల్ప విద్యానైపుణ్యమున విద్యానగరము నిర్మిత మైనది. శ్రీచక్రాకారములో అలనాడీనగరము నిర్మితము. నగరము నందేభాగమున నేయే దేవతలుండవలయునో యాలోచించి తత్తద్దేవతల స్థాపనము జరిగినది. విరూపాక్షస్వామి, పాండురంగవిఠలుడు హజారరామస్వామి. ఉగ్రనరసింహస్వామి, సాళువగణేశుడు, శ్రీకృష్ణుడు, శక్తి, లక్ష్మి మున్నగు దేవతలను నాగనాచార్య విద్యారణ్యస్వాములు చిరమాలోచించి యుంత్రి మంత్రిముల బలముతో ప్రతిష్ఠించినారు. ఆ నగరమునకు శంకుస్థాపన మొనర్చిన ముహూర్తబలము, ఆయాదేవతల బలముకలిసి ఆవీటిని శత్రుదుర్భేద్యముచేసినవి.

హరిహరునకు కంపరాయలు బుక్కరాయలు మారన ముద్దప అని నల్వురుసోదరులువ్వారు. వీరిసహాయముతో నాతడు రాజ్యమును నలుగడలకు విస్తరింపజేసినాడు. అతడు నాలుగైదేండ్లలోనె తుంగభద్రను దాటి బాదామివరకు తనరాజ్యమును విస్తరింపజేసి ఆయాశయమును శాసనబద్ధ మొనర్చినాడు. బాదామిలో హరిహర రాయలు మహామండలేశ్వరు డనియు శాపగెతప్పద రాయర గండ

డనియు, పూర్వపశ్చిమ సముద్రాధీశ్వరు డనియు బిరుదముల నంది నాడు. ఈయన సోదరుడైన మారప కుంతలదేశ వతంసమగు వనవాసిని పండ్రెండువేల రాజ్యమును జయించిరి గోమంతశైల మని ప్రసిద్ధిగన్న చంద్రగుప్తి (చంద్రగుత్తి)ని రాజధానిగా జేసికొన్నాడు. అంతేకాదు పడమటి సముద్రతీరము వఱకుగల రాజ్యమును గెలుచుచు బోయి అచ్చట నున్న గోకర్ణ క్షేత్రములో మహాబలిస్వామిని పూజించి ధన్యుడయినాడు. మారపరాయలు కాశీవిలాస క్రియాశక్తియను శివాచార్యుని శిష్యుడై శైవమత సంప్రదాయమును వృద్ధిపరచి నాడు.

తరువాత ప్రభుని హృదయమున మొదటి దేవరాయలు మెఱసినాడు. ఇతని కాలమున ఆంధ్రసామ్రాజ్య మింకను విస్తరించి నది.....

పిమ్మట ప్రౌఢదేవరాయలు రాజు హృదయపీఠమున నధివ సించెను. ఈతడు సంగమ రాజులలో అగ్రగణ్యుడు. ఇతనికాల మునకే పారసీకుల రాయబారి అబ్దుల్ రజాక్ విజయవగరమును జూడవచ్చి తత్పట్టణమహోన్నతిని రాయలవారి ప్రాభవమును జూచి ముగ్ధుడైనాడు. ఈ ప్రభువు నాస్థానమున ధర్మాధికార విద్యాధికార ములను నెఱపిన ముమ్మనసాయమునను శ్రీ నాథకవి సార్వభౌముడు గౌడడిండిభట్టు కంచుఢక్కను బదాబదలు చేయించినదీ ప్రౌఢదేవ రాయలవారి కొలువు కూటమునసే గదా!

బ్రహ్మశ్రీ కొండూరి వీరరాఘవాచార్య — లేపాక్షి పుట. 879

ఈ సందర్భమునసే—"విజయనగర సామ్రాజ్య సంస్థాపకరాద రాజగురు విద్యారణ్య క్రియాశక్తి గురువరేణ్యారు" అనువ్యాసమున పొచ్. మల్లప్పగారు కన్నడసాహిత్య పరిషత్ పత్రికలో కొంత చర్చించిరి.(జూలై 1967)కాని అందు మనకు ఉపయోగించు విషయము పరిమితము. శ్రీతమ్మయగారు నుడివినట్లు చంద్రభూషక్రియాశక్తి ఎవరనునది శ్రీనాథుని విషయమున జిజ్ఞాసగలవారి కొకముఖ్య విషయమే! కాని శ్రీ తమ్మయ్యగారు చెప్పినట్లుగాక విజయనగర రాజవంశములో అన్నదమ్మలే రాజ్యమునకు ధర్మరాజ్యమునకు వార సత్వము నేర్పఱచుకొన్న శ్రీరామవాచార్యుల వారి విషయప్రతిపాదనము గమనింపుడు. అది హరి హరిహరబుక్క రాయలవారి నుండి సంగమ ప్రౌఢదేవరాయల వారివరకు అనుస్యూతమైయుండి యుండనోపు. అందువలన చంద్రభూషక్రియాశక్తి రాయలు రాజ వంశీకుడైన ధర్మరాజ్యాధీశుడును-అందును వీరశైవుడు నని స్పష్ట మగుచున్నది. అతడు రాజవంశీయు డగుటవలన క్రియాశక్తిరాయలను పేరిట ధర్మ సాహిత్య విషయముల యందును పండితులను విద్యలను ఆదరించుటయందు శ్రద్ధగైకొని యుండెడి అధికారిగ వ్యవహరించి నట్లు తెలియనగును. కాని ఆతడొక గొప్ప చారిత్రిక పురుషు డై యుండకపోవ్వనని నాయభిప్రాయము. అట్లే కొందరనుకొన్న చంద్ర శేఖరా చార్యులవారికిని ఇట స్థానములేదు. రాయ శబ్దము చూడుడు.

శివశ్రీ తమ్మయగారభిప్రాయ పడిన చంద్రభూషణ దేవ ఒడయరునకు క్రియాశక్తి శబ్దము శాసనమున సూచితము కాలేదు గదా! వారే పైన నుడివినట్లు క్రియాశక్తిమఠములు పండితారాధ్య మఠములు శివాచార్యమఠములు వేఱనియే చూడవలెను.

III

బ్రహ్మవిద్యాచార్యుల పరంపర

(బృహదారణ్యకోపనిషత్తు నుండి)

మొదటిపట్టిక-ఆధారము		రెండవపట్టిక ఆధారము
బృహదారణ్య		బృహదారణ్య
కోపనిషత్తు II-6		కోపనిషత్తు VI-5
I	A	II B
28 బ్రిహ్మాన్		
27 పరమేష్ఠిన్		
26 సాశగ		
25 సనాతన		
24 సనారు		
23 వ్యష్టి		
22 విప్రచిత్తి		
21 ఏకర్షి		
20 ప్రిధ్వంసన		
19 మృత్యుప్రిధ్వంసన		
18 అధర్వైవ		
17 ధధ్యఙ్ అధర్వణ		
16 అశ్విన		
15 విశ్వరూపత్వాష్ట్రు		
14 అభూతిత్వాష్ట్రు		
13 ఆయసాంగీరస	బ్రహ్మాన్	సూర్యుడు

		A	—	B
12	వధిన్‌శుభ్ర	పత్రిజాపతి (హిరణ్యగర్భ)		
11	వత్స ₄పత్‌బభ్రువ	తుర్జ (కవసికొడుకు)	వచ్ (శ్రీమతి)	
10	వైదర్భికౌటన్య	యజ్ఞవచస్	కళ్యప (నిధృవునికొడుకు)	
9	గాలవ	కుసి	శిల్పకళ్యప	
8	కుమారహారీత	వాత్స్య	హారితకళ్యప	
7	కైశోర్యకప్య	శాండిల్య	ఆసిత (వర్షఘనునికొడుకు)	
6	శాండిల్య	వామాశాయన	జిహ్వావత్ (బధ్యోగుని కొడుకు)	
5	వాత్స్య	మహీధ్ర	వాజిసరస్	
4	గౌతమ	కౌత్స	కుర్షి	
3	గౌతమ	మాండవ్య	ఉపవేశి	
2	మంతి	మండకయాని	అరుణ	
1	ఆత్రేయ	సంజీవిపుత్ర	ఉద్దాలక	
0	భరద్వాజ		యాజ్ఞవల్క్య	
0	భారద్వాజ		యాజ్ఞవల్క్య	
1	ఆసుర		ఆసూరి	
2	అనుశాయన		ఆసురస్యాన & యాస్క	
3	జతుకర్ణ్య		ఆసురీవాసిన్ (ప్రశ్నిపుత్ర)	
4	పారాశర్య		సంజీవిపుత్ర	
5	పారాశర్యాయన		పాచీన యోగీపుత్ర	
6	ఘృతకౌశిక		కర్షకేయీపుత్ర	
7	కౌశికాయని		వైదర్భీపుత్ర	
8	వైజవాపాయన		కౌండినీపుత్ర	
9	భారద్వాజ		రథీతరీపుత్ర	

10	గౌతమ	సండలీపుత్ర
11	భారద్వాజ	మండూకీపుత్ర
12	పారాశర్య	మాఁడూక్యాయనీపుత్ర
13	శైతవ - ప్రాచీనయోగ్యులు	జయన్తీపుత్ర
14	గౌతము	ఆలంబీపుత్ర
15	అనభిమ్లత	ఆలంబాయనీపుత్ర
16	అనాభింలత	సంకృతీపుత్ర
17	శాండిల్యుడు - అనాభిమ్లతయు	సౌంగీపుత్ర
18	అగ్నివేశ్య	అర్భభాగీపుత్ర
19	గౌతము & కౌశిక	వార్కరుణీపుత్ర I
20	శాండిల్య	వార్కరుణీపుత్ర II
21	కౌడిన్య	పారశరీపుత్ర
22	కౌశిక	వాత్సీపుత్ర
23	గన్నవన	పారశరీపుత్ర
24	పౌతిమాస్య	భారద్వాజీపుత్ర
25	గౌపవన	గౌమతీపుత్ర
26	పౌతిమాస్య	ఆత్రేయీపుత్ర
27		కపిపుత్ర
28		కాణ్వీపుత్ర
29	వైయాఘ్రపత్తి & ఆలంబీపుత్ర	
30		కౌశికీపుత్ర
31		కాత్యాయనీపుత్ర
32		పారాశరీపుత్ర
33		ఔపస్వతీపుత్ర

34 పారాశరీపుత్రి
35 భారద్వాజీపుత్రి
36 గౌతమీపుత్రి
37 కాత్యాయనీపుత్రి
38 పౌలిమాసీపుత్రి

ఇందున్న సానగ సనాతన అవాభూన విశ్వరూప ఆంగీరస దధ్యజ్ అధర్వ శిల్పకాశ్యప శబ్దములకు నిఘంటువులలో లభించు అర్థములు తప్పులుగనో చాలనివిగనో ఉండును. విపులముగ తెలిసికొనగోరు వారు తప్పక విశ్వబ్రాహ్మణ ధర్మచరిత్రము నఱయుట మేలు.

IV PANCA BRAHMA FORM OF SIVA

Let it suffice to say that the religious world Plea expressed by the hymns, in particular those to Siva, is akin to that of Saivasiddhanta. Siva-ditya is the Universal god and source of all existance. In the shape of triad Brahma Vishnu-Rudra, hecreates governs and destroys the world. He is also kuawn as the five fold (Panca) Brahma Isana, Sadyojata, Vamadeva (in Bali Bamadeva) Tatpurusha and Aghora. Fivefold is also the syllable Om., the primeval sound manifestation of the absolute a-e-m-nada-bindu. The gods corresponding with these five parts are Brahma-Vishnu-Rudra-Sadasiva (or Mahesvara) and Paramasiva. Interesting is the word Sunya may be used for denoting Siva's most transcendental nature.

(Sanskrit Texts and Indian Religion in Bali)

T. GOUDRIAAN
Oriental Institute Utrecht (Holland)

From :
India's Contribution to world thought and culture : Vivekananda Commemoration Volume - Page 555

Blank Page

62

త్వరలో వెలువడనున్న గ్రంథములు



౧ శ్రీనాథుని కావ్య సర్వస్వము

౨ ఆముక్తమాల్యదా హృదయావిష్కరణము

౩ నన్నెచోడని దారిద్ర్య విదార్వణ స్తవము

౪ వేమన తత్త్వామృతము

౫ విష్ణుపురాణ వ్యాఖ్యాసారము

౬ బౌద్ధవాఙ్మయ సర్వస్వము

౭ మహారాష్ట్రీయ సంస్కృతీ: సారస్వతము

౮ విష్వక్సేన సంహిత

౯ గార్గేయాగమ పంజిక

౧౦ మీమాంసాహృదయము

Check List

Book Number	CPO3H2211	Date	25/5/20
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	CT, 48, G1		
Missing Pages	NIL		
Prepared	Jyothi	Scanned	Mounika
PS		Pages	69